అక్టోబరు 15 - 24
శరన్నవరాత్రులు

సంపుటి 2 సంచిక 2 | అక్టోబరు 2023

# గురువాణి

శ్రీవిద్యా జ్ఞాన పీఠం ఆధ్యాత్మిక మాస పత్రిక



**అంతరార్థము**
శ్రీ దేవి ఖడ్గమాల

**గురువాణి**
ధన్వంతరీ మంత్రములు

**శ్రీవిద్యా మందిరాలు**
శ్రీ కుక్కే సుబ్రమణ్య స్వామి

**శ్రీవిద్యా సాధన**
నవరాత్రులలో నిత్య పూజా విధి

## నవరాత్రులలో అమ్మవారి అవతారములు



# శ్రీ రాజరాజేశ్వరీ ధ్యానం

**యా త్రైలోక్యకుటుంబికా వరసుధాధారాభిసంతర్పిణీ
భూమ్యాదీంద్రియచిత్తచేతనపరా సంవిన్మయీ శాశ్వతీ |
బ్రహ్మేంద్రాచ్యుతవందితేశమహిషీ విజ్ఞానదాత్రీ సతాం
తాం వందే హృదయత్రికోణనిలయాం శ్రీ రాజరాజేశ్వరీం**

# గురువాణి
విషయ సూచిక

**గురువాణి ఆధ్యాత్మిక మాస పత్రిక**
సంపుటి -2 సంచిక - 2, అక్టోబరు 2023,
44 పేజీలు

**గురువాణి** డిజిటల్ తెలుగు మాస పత్రిక, శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్ వారిచే ముద్రించబడినది.

గురువాణి సమాచార పత్రికను అందరికీ షేర్ చేయడం, యూ ట్యూబ్ ఛానల్ మరియు ఫేస్ బుక్ పేజి లలో చేరడం ద్వారా పీఠం యొక్క కార్యక్రమాలలో మీరు భాగస్వాములు కావచ్చును.

Subscribe Newsletter | Follow on Facebook | Subscribe YouTube

©Srividya Learning Centre

**శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్**
#69, 6th Cross Street, Girinagar Phase I,
Bengaluru, K A 560085, India.

srimeru999@gmail.com

+91 8088256632

www.srimeru.org

**ఈ సంచికలో** **పేజీ**

**కవర్ పేజీ చిత్రము**
శ్రీ రాజరాజేశ్వరీ

**ధ్యానం**
శ్రీ రాజరాజేశ్వరీ ధ్యానం 02

**గురువాణి**
ధన్వంతరీ మంత్రములు 04

**అంతరార్థము**
శ్రీ దేవి ఖడ్గమాల 06

**శ్రీ విద్యా జ్ఞాన పీఠము సమాచారం** 09

**శ్రీవిద్యా సాధన**
నవరాత్రులలో నిత్య పూజా విధి 11

**శ్రీవిద్యా మందిరాలు**
శ్రీ కుక్కే సుబ్రమణ్య స్వామి దేవస్థానం 27

**నివారణోపాయములు**
అబ్బాయిలకు పెళ్లి కావడానికి 31

**ప్రశ్నలు – సమాధానములు** 33


**సాధకుల అనుభవాలు** 35

**బాలల విభాగము** 37

**రాబోయే కార్యక్రమాలు / జరిగిన కార్యక్రమలు** 39

**కాల నిర్ణయ పట్టిక** 42

**చివరి పేజీ చిత్రము**
దుర్గా దేవి



గురువాణి

గురూజీ సందేశము

# ధన్వంతరీ మంత్రములు

## శ్రీ గురు కరుణామయ

**శ్రీ మాత్రే నమః**

**"రసో వై సః"**

ఈ ప్రపంచం అంతా ఆనందం కోసమే సృష్టించబడింది. ఆనందంతోనే నడిపించబడుతుంది. ఆనందం కోసమే లయం చేయబడుతుంది. దీన్నంతటిని నడిపించే అమ్మ శ్రీ చక్రంలో బిందు స్థానంలో ఉంటుంది, ఇది అన్నింటి కన్నా ఉపరి భాగం. ఇది ఎత్తు, పొడవునకు సంభందించిన ఉపరి కాదు. అన్ని ఆలోచనలకి,నామాలకి ఇది అతీతమైనది, కొలవబడలేనిది,ఊహలకి అందనిది. సర్వానందమయ చక్రం అన్న స్థానములోఉన్నది. ఒక మనిషి ఇంకో మనిషిని నిలువునా చంపేస్తున్నా కూడా చూస్తూ ఆనందం ఎవ్వరికీ రాదు కదా. అలా ఆనందించడం రాక్షసం అనుకుంటాము కానీ ఆ స్థితి వీటన్నింటికి అతీతముగా ఉంటుంది. 'ధర్మా ధర్మ వివర్జిత' కాబట్టి అది ఊహకి కూడా అందదు. మనిషి రూపంలో ఉన్న మన ఊహకి కూడా అందనటువంటిది సర్వానందమయ చక్రం. అక్కడ ఉన్నటువంటి ఆ అమ్మని ఉపాసన పూర్వకంగా ఎలా చేరుకోవాలి అన్నది తెలుసుకుందాం. ఈ జ్ఞానం గురువు గారికి ఆలోచనల రూపంలో స్ఫురించింది. అమ్మవారి అనుగ్రహం, వారి గురువుగారి అనుగ్రహం వల్ల తరచూ ఇటువంటి ఆలోచనలు వచ్చినప్పుడు మరియు అది నిలుపుకోగల శక్తి ఉన్నప్పుడు మనతో పంచుకుంటున్నారు.

అచ్యుత, అనంత, గోవిందా అనే ఈ మూడు మంత్రాలు ధన్వంతరి మంత్రాలని చెప్పబడతాయి. ధన్వంతరి అంటే అందరూ జ్వరానికి, క్యాన్సర్ ఇటువంటి బయట కనిపించే రోగాలను నయం చేయడానికి ఉపయోగపడే మంత్రాలు అనుకుంటారు. అది నిజమే కానీ దానికన్నా గొప్ప రోగాలు మనలో ఉన్నాయి. ఉదాహరణకు కోపం, ద్వేషం, ఈర్ష, అసూయ, 'నేనేమీ కాను , నాకేమీ లేదు' అన్న ఆత్మన్యూనతా భావాలు ఇవన్నీ బయట ఉన్న రోగాల కన్నా భయంకరమైనవి. బయట ఉన్న రోగం కేవలం మన శరీరాన్ని నశింపచేస్తుంది. మన వరకే మనల్ని బాధిస్తుంది కానీ లోపల ఉన్న రోగం వల్ల సమాజానికి కూడా చాలా ప్రభావం ఉంటుంది. కాబట్టి లోపల ఉన్నవి భయంకరమైన రోగాలు. ఈ రోగాలని నయం చేయడానికి ఈ మూడు పదాలలో ఉన్నటువంటి తత్వాన్ని అర్థం చేసుకోవడమే ధన్వంతరి తత్వం.

"**అచ్యుతాయ నమః**" చ్యుతం అనగా పడిపోవడం. మనం బ్రహ్మ అని చెప్తుంది మహా వాక్యం. "ప్రజ్ఞానం బ్రహ్మ - అహం బ్రహ్మాస్మి - తత్వమసి - అయమాత్మా బ్రహ్మ" మన ప్రాపంచికములో ఉండే భౌతిక శాస్త్రం,రసాయన శాస్త్రం,ఖగోళ శాస్త్రం ఇవన్నీ జ్ఞ్యానం ఐతే ప్రసిద్ధమైన జ్ఞ్యానం అంటే 'నేను ఎవరిని, ఎందుకు వచ్చాను, నాకు ఏమి కావాలి? అన్నీ ఉన్న బ్రహ్మ పదార్థం అయిన నేను ఇలా ప్రాపంచిక విషయాల కోసం వెంపర్లాడడం ఎంత అవివేకం'

ఇటువంటి తత్వ శోధన చేయడమే ప్రజ్ఞానం. ఆ ప్రజ్ఞ్యాన స్థితిలో నుండి జ్ఞ్యాన స్థితి, అజ్ఞ్యాన స్థితిలో పడిపోవడమే చ్యుతం. "అచ్యుతాయ నమః" అన్నప్పుడు చ్యుతం నుండి రక్షించే వాడు అని అర్థం. ఇది అంతా ప్రస్తావించడానికి గల కారణం సర్వానందమయ చక్రం సహస్రారంలో ఉన్నది. అక్కడ ఉండాల్సిన 'నేను' అనగా 'నా ఎరుక ఆ స్థానంలో ఉంచాల్సిన నేను' మూలాధార, స్వాధిష్ఠాన మధ్యలో ఉంచి బాధని అనుభవిస్తున్నాం. అందువలన "అచ్యుతాయ నమః" అన్న మంత్రం మనకి చాలా ఉపయోగపడుతుంది.

**"అనంతాయ నమః"**

మన శరీర ఆకృతినో, మన పరిస్థితులనో తలచుకుని బాధపడడం. 'నాకు ఇంతే తెలుసు, నాకు ఇంతే వుంది' అని ఆత్మ న్యూనతతో ఎప్పటికీ పరిమితులకు లోబడి ఉండడం. నిజానికి సహనానికి, మంచితనానికి కూడా హద్దు ఉంటుంది అని విపరీత ఆలోచనలు చేస్తాం కానీ మంచితనానికి హద్దు ఎందుకు? కోపానికి కదా హద్దు ఉండాలి. ఇలా దేనికి హద్దు ఉండాలి దేనికి హద్దు ఉండకూడదు అని కూడా తెలియకుండా అన్నింటికీ హద్దులు పెట్టుకుని పరిమితికి లోబడి జీవించే స్థితిలో నుండి అనంతమైన స్థితికి అనగా ఈ విధముగా ఉంటేనే మంచిది ఇలాగే ఉండాలి అన్న స్థితి నుంచి ఆ విధముగా కూడా ఉండవచ్చు అలా కూడా ఉండడానికి అవకాశం ఉంది అనే విశాల దృక్పధంతో ప్రపంచాన్ని చూడడమే అనంతం. అప్పుడు అనంతమైన ఆనందం లభిస్తుంది. మనకు పిల్లవాడు చక్కగా చదువుకుంటేనే ఆనందం. కానీ చదువుకోకుండా ఉండేందుకు ఆ జీవి యొక్క కర్మ ప్రభావముల ఆస్కారం ఉంది అని నేను తెలుసుకున్నప్పుడు అతను ఎలా ఉన్నా నాకు ఆనందముగా ఉంటుంది. 'నా కొడుకు నా సంతతి, నేను అతని ద్వారా నాకున్న సృష్టి' అనే శక్తిని చూస్తూ ఆనందిస్తున్నాను. ఇది అనంతం.


**గోవిందా** అనగా భూమిని రక్షించే వాడు. మనల్ని మనం ఆనంద స్థితిలో ఉంచుకోవడం మొదలు పెట్టిన తరువాత దాని ప్రభావము వల్ల మన ఉనికి మాత్రం చేత ప్రపంచానికి కూడా మేలు చేయగలవారవుతాము. "స తరతి తరతి" అన్నట్లు, మనం తరించి మనతో పాటు పదిమందిని తరింపచేయాలి. గురువుగారు సౌందర్యలహరి అనే సంస్థ స్థాపించి ప్రవచనాలు, పూజలు, హోమములు ఇలా పలు రకముల కార్యములు చెయ్యడానికి గల కారణం ప్రపంచానికి కాస్త సహాయం, సేవ చేసినా మన పిల్లల్ని, కుటుంబాన్నే కాకుండా మన సమాజానికి కూడా మేలు చేస్తుంటుంది. ఈ సేవ ముందు తరం వారికి తప్పకుండా దోహదం చేస్తుంది. గోవిందా అనగా మన యొక్క ప్రవర్తన వల్ల, సమాజానికి సన్మార్గం చూపించే దిక్సూచిలాగా ఉండాలి. అందరూ మనిషి అంటే ఇలా ఉండాలి, జీవనం అంటే ఇలా ఉండాలి అనుకోవాలి. రాముడిలా సత్యవంతుడై ఉండాలి, ధర్మ పరిపాలన చెయ్యాలి అని చెప్పుకుంటాం. కృష్ణుడిలా నిగ్రహ శక్తి ఉండాలి అని కృష్ణుడి గురించి చెప్పుకుంటాం. వాళ్ళు ఎలా ఒక దిక్సూచిలా ఉన్నారో అలా మన జీవన శైలి కొంతమందికైనా ప్రేరణ కలిగిస్తే అటువంటి స్థితి గోవిందా. మన జీవితం ప్రపంచం మీద మంచి ప్రభావాన్ని చూపించాలి.

**శ్రీ మాత్రే నమః**

## గురువాణి

అంతరార్థము





# శ్రీ దేవి ఖడ్గమాల

గురువాణి 06
అక్టోబరు 2023

# త్రినేత్రోజ్వలాం

**(భాగము 2)**

## సౌవర్ణాంబరధారిణీం

అంబరము అనగా వస్త్రము. దేవి నిరాకారమైనది మరియు అనంతమైనది. ఆమె అన్ని దిక్కులను మరియు విశ్వమును వస్త్రముగా ధరిస్తుంది. అలాంటి ఆమె కోసం మనము వస్త్రము ఎలా కనుగొనగలం? సౌవర్ణము అనగా బంగారం. బంగారం అనేది అమ్మవారికి మరియు ప్రతి స్త్రీ శక్తికి ఆభరణాలలో ఉపయోగించే ఒక అత్యున్నత లోహం. ఒక వ్యక్తి యొక్క వ్యక్తిత్వము బంగారంతో పోల్చబడుతుంది. 'హిరణ్య వర్ణాం హరిణీం సువర్ణ రజతస్రజామ్' లేదా 'సౌవర్ణాంబర ధారిణీం' అని తల్లిని అత్యంత వైభవంగా ప్రార్థిస్తున్నాము కదా. ఆమె ప్రతిచోటా ఉంది; త్యాగరాజు తన యొక్క ప్రతి కృతిలో రాముడిని స్తుతించినట్లే, అమ్మను వర్ణించే మాటల ఆటయే ఈ స్తోత్రములు, పూజలు. తల్లి తేజస్సును అనుభవించే వారెవరైనా, ఆ ప్రకాశంలో మునిగిపోతారు. తమ స్వంత గుర్తింపును కోల్పోతారు. అది ఆమె ప్రకాశం యొక్క శక్తి.

## వరసుధాధౌతాం

'వర' అనగా ఆశీర్వాదం లేదా అనుగ్రహం, 'సుధ' అనగా అమృతం. ఈ అమృతానుగ్రహ తేజస్సులో తడిసి మునకలు వేయడం వల్ల మనం అమరత్వాన్ని పొందుతాము. ఎందుకంటే "ఈ సమస్త విశ్వమంతా నిండి ఉన్నది నేనే. నాకు, ఈ విశ్వానికి భేదము లేదు" అని మనం గుర్తించినప్పుడు మన యొక్క స్వీయ ఉనికిని కోల్పోయినా ఈ విశ్వం శాశ్వతం కాబట్టి "నేను ఈ విశ్వంలో అన్ని వేళల యందు ఉంటాను" అని తెలుసుకుంటాం. 'ధౌతాం' అనగా అమ్మ, ఈ అమృతంలో పూర్తిగా మునిగి ఉంది. క్షీర-సాగర మథన సమయంలో దేవతలు మరియు రాక్షసులు కేవలం ఒక చుక్క అమృతాన్ని ఆస్వాదించగలిగారు, కానీ అమ్మ, అనుగ్రహం అనే అమృతంలో పూర్తిగా మునిగి ఉంది. ఆమె "శ్రీశివా శివశక్త్యైక్య రూపిణీ లలితాంబికా". అమ్మవారు మనల్ని తనలో ఐక్యం చేసుకుంటుంది. ఇలా అమ్మతో ఏకం అవ్వడం వల్ల అమరత్వం సిద్ధిస్తుంది.

## త్రినేత్రోజ్వలాం

అమ్మవారి మూడు కన్నులూ చాలా ఉజ్వలమైనవి (ప్రకాశవంతమైనవి). మూడు కళ్ళలో ఒక కన్ను గతం, ఇంకొక కన్ను వర్తమానం మరొక కన్ను భవిష్యత్తును సూచిస్తాయి. మూడు కన్నులు చాలా ప్రకాశవంతంగా ఉన్నప్పటికీ, అత్యంత ప్రకాశవంతమైనది మధ్యలో ఉన్నమూడవ కన్ను, అది మన్మథుడిని సహితం దహించినది. కామేశ్వర, కామేశ్వరి, వీరిద్దరికీ మూడవ కన్ను ఉంటుంది. రెండు కళ్ళు లేకుండా, అందరికీ మూడవ కన్ను మాత్రమే ఉంటే, ప్రతి ఒక్కరూ శివుడే! అంటే దాని అర్థం అందరూ ద్రష్టగా మాత్రమే ఉండి ఏ కర్మలూ చెయ్యరు. గతం మరియు వర్తమానం వల్ల మాత్రమే మనం జీవిత కార్యకలాపాలలో పాల్గొంటాము. గతంలో జరిగిన కొన్ని సంఘటనలు జ్ఞాపకానికి వచ్చి, వర్తమానం గురించి భయపడేలా చేస్తాయి. భవిష్యత్తులో ఏమి జరగబోతోందో అనే ఆలోచన కూడా వర్తమానం గురించి భయపెడుతుంది. కాబట్టి గతం మరియు భవిష్యత్తు – ఈ రెండింటి వల్ల మన మూడవ కన్ను ఉజ్వలంగా ఉండదు. భవిష్యత్తులో జరిగబోయే సంఘటనలని మనం నియంత్రిచలేము, అలాగే గతంలో జరిగిన సంఘటనల్ని కూడా మనం నియంత్రించలేము. కేవలం వర్తమానంలో జరిగే విషయాలను అనుభూతి చెందుతాము. ఇదియే "శివ." అనగా ద్రష్టగా మాత్రమే ఉండడం. మన రెండు కళ్ళు జీవుడికి చెందినవి ఒకటి ప్రేత లేదా భూత కాలం ఇంకొకటి భవిష్యత్ కాలం . భవిష్యత్తు ఉనికిలో లేదు కేవలం ఒక భ్రమ. తర్వాతి క్షణంలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. కనుక, మనం మూడవ కన్నుతో మాత్రమే నిజమైన అనుభవాన్ని పొందగలం.



# కాంచీపురం శ్రీవిద్యా జ్ఞాన పీఠం అప్‌డేట్

## ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులు

**సరిహద్దు రేఖ సర్వే**: శ్రీవిద్యా జ్ఞాన పీఠం సరిహద్దు రేఖ సర్వేను స్థానిక ప్రభుత్వ అధికారులు విజయవంతంగా నిర్వహించారు. మన పీఠం అభివృద్ధి ప్రక్రియలో ఈ ముఖ్యమైన దశ. మన భూమి విస్తీర్ణం మరియు దానిని మన రాబోయే ప్రాజెక్ట్‌ల కోసం ఎలా ఉపయోగించాలో పూర్తిగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడుతుంది.

**కాంటూర్ సర్వే**: సరిహద్దు సర్వేతో పాటు సవివరమైన కాంటూర్ సర్వే కూడా పూర్తి చేశాం. ఈ రకమైన సర్వే మన భూమి యొక్క సహజ భూభాగం మరియు స్థలాకృతి గురించి అవసరమైన డేటాను అందిస్తుంది.

## జరుగుతున్న పనులు

**సైట్ డెవలప్‌మెంట్**: మనం ప్రస్తుతం సైట్ డెవలప్‌మెంట్ దశలో ఉన్నాము - ఇందులో ల్యాండ్ ఫిల్లింగ్ వంటి పనులు ఉన్నాయి. ఈ ప్రక్రియలో నిర్మాణం కోసం ల్యాండ్‌స్కేప్‌ని సరిదిద్దడం, భద్రత మరియు స్థిరత్వం కోసం అవసరమైన అన్ని నిబంధనలు మరియు ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవడం.

**బిల్డింగ్ అంచనాలు**: పీఠం పరిధిలోని వివిధ యూనిట్ల నిర్మాణానికి సంబంధించిన వివరణాత్మక అంచనాలను రూపొందించడంలో మేము చురుకుగా పని చేస్తున్నాము. ఈ అంచనాలు మెటీరియల్ ఖర్చులు, లేబర్, టైమ్ షెడ్యూల్‌లు మరియు మొత్తం బడ్జెట్ నుండి అన్ని అంశాలను కవర్ చేస్తాయి. సరైన ప్రాజెక్ట్ ప్రణాళిక మరియు ఆర్థిక నిర్వహణ కోసం ఈ కీలకమైన దశ అవసరం.

## పెండింగ్ పనులు:

**కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (CSR) ప్రాజెక్ట్ నివేదికలు**: కార్పొరేట్ దాతలకు అందించే సమగ్ర ప్రాజెక్ట్ నివేదికలను సిద్ధం చేసే ప్రక్రియలో ఉన్నాము. ఈ నివేదికలు మన ప్రాజెక్ట్‌ల స్వభావం మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత సూత్రాలకు అనుగుణంగా ఎలా ఉంటాయి అనే వివరాలను వివరిస్తాయి.

**CSR నిధులను పొందడంలో మనకు సహాయం చేయడానికి ఆసక్తి ఉన్న వారిని సంప్రదించవలసిందిగా మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము.**



# కాంచీపురంలో నిర్మించబడే శ్రీ విద్యా జ్ఞాన పీఠమునకు తోడ్పడండి!

**శ్రీ మాత్రే నమః**

అన్ని విద్యలలో కెల్లా గొప్పది శ్రీవిద్య అని చెప్పబడుతుంది. ఎందుకంటే, దీనిలో ప్రాపంచిక, ఆధ్యాత్మిక లక్ష్యాలను చేరుకునే పద్ధతులు, అవకాశాలు మెండుగా ఉంటాయి. ఇటువంటి శ్రీవిద్యను అందరికీ నేర్పేవారు కరువైపోవడమే కాదు, ఆ విద్యను శాస్త్రబద్ధమైన రీతిలో ఉపాసన చేయడానికి అనువైన ప్రదేశాలు కూడా తగ్గిపోయాయి. ఏ ఉపాసన అయినా ఏదైనా క్షేత్రంలో చేస్తే ఫలితం ఎక్కువగా ఉంటుందని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి.

ఈ లోటును తీర్చడానికా అన్నట్లు సుప్రసిద్ధ శక్తి పీఠములలో ఒకటైన కాంచీపురంలో 9 ఎకరాల విస్తీర్ణంలో ప్రసిద్ధ శ్రీ విద్యా ఉపాసకులైన శ్రీ గురు కరుణామయ గారిచే ఒక శ్రీ విద్యా జ్ఞాన పీఠము నిర్మించబడుతున్నది.

ఇందులో, శ్రీ విద్య ప్రధాన దేవత అయిన రాజరాజేశ్వరి, సదాశివునిమీద ఆశీనురాలై, 9 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో భక్తులను అనుగ్రహిస్తుంది. అమ్మవారికి ఇరువైపులా 5 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో రాజశ్యామల, వారాహీ దేవతలు భక్తులలో ఆకర్షణ శక్తిని పెంచి, వారిని వ్యతిరేక శక్తులనుండి (నెగెటివ్ ఎనర్జీ) కాపాడుతూ ఉంటారు.

అంతే కాదు. సంప్రదాయ రీతులలో విశాలంగా నిర్మించబడే యాగశాలలో అన్ని రకాల హోమ గుండములు, నిర్మాణం చేయబడతాయి. వీటితోబాటు, ఒక పెద్ద గోశాల, రెండు పుష్కరిణులు, వాటి చుట్టూ ఉపాసకులు కూర్చుని ధ్యానం చేసుకోవడానికి వసతులు, చిత్రాలలో చూపించిన విధంగా నిర్మించబడతాయి.

నక్షత్రవనం, ఔషధ వనాలతో పాటు, శాస్త్రములలో చెప్పబడిన శ్రీ విద్యా సాధనకు సంబంధించిన అన్ని పుష్ప,ఫల, పత్ర వృక్షములు 3 ఎకరాల స్థలంలో పెంచబడతాయి. ఈ వనంలో నడిస్తే, అనేక ఆరోగ్య సమస్యలు తీరడమేకాకుండా, గ్రహ సంబంధమైన సమస్యలు కూడా పరిష్కరించబడతాయి అని నమ్మకము.

వీటన్నింటితో బాటు, ఆసక్తి గల సాధకులు శాశ్వతంగా ఉండి ఉపాసన చేసుకోవడానికి, లేదా సంవత్సరంలో కొంత కాలం ఉండడానికి వీలుగా ప్రత్యేక వసతి గృహాలు నిర్మించబడతాయి.

కావున, భక్తులెల్లరూ ఈ బృహత్సంకల్పానికి దోహదపడుతూ, శ్రీవిద్యా ఉపాసకులకు మాత్రమే కాకుండా, పామర జనానికి కూడా ఉపయోగ పడే ఈ అద్భుత పీఠ నిర్మాణానికి ఇతోధికంగా విరాళాలు అందించి సహాయ పడవలసిందిగా వినమ్రంగా అర్థిస్తున్నాము.



దాతలు దిగువ ఇవ్వ బడిన QR code ను scan చేసి, విరాళాలు శ్రీ విద్యా లెర్నింగ్ సెంటర్ యొక్క యాక్సిస్ బ్యాంక్ అకౌంట్ నందు జమచేయవచ్చును. మరిన్ని వివరములకు 8088256632, 9951998444, 8861858899 లలో ఏదైనా ఒక ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించగలరు.

డొనేషన్ ఇచ్చేడివారు వారివారి చిరునామా ఇచ్చినచో అమ్మవారి ప్రసాదము పంపించగలము





# నవరాత్రులలో నిత్య పూజా విధి

# దేవీ నవరాత్రులలో నిత్య పూజా విధానము

## 1. గురుధ్యానము

గురు మంత్ర దీక్ష ఉన్నచో గురుమంత్రాన్ని రెండు సార్లు లేదా క్రింది శ్లోకాన్ని రెండు సార్లు, గురు ముద్రతో గానీ, నమస్కార ముద్రతో గానీ పఠించాలి.
గురుర్బ్రహ్మ, గురుర్విష్ణుః, గురుర్దేవో మహేశ్వరః,
గురుస్సాక్షాత్ పరబ్రహ్మ, తస్మైఓం శ్రీ గురవే నమః.

## 2. గణపతి ధ్యానము

నమస్కార ముద్రతో గణపతి మంత్ర దీక్ష ఉంటే గణపతి మంత్రాన్ని నాలుగు సార్లు, లేదా క్రింది శ్లోకాన్ని ఒకసారి పఠించాలి.
శుక్లాంబరధరం విష్ణుం, శశివర్ణం చతుర్భుజం,
ప్రసన్న వదనం ధ్యాయేత్, సర్వ విఘ్నోపశాంతయే.

## 3. ఆచమనము

ఒక ఉద్ధరిణతో (స్టీలుది కాకుండా) కుడి చేతిలో నీరు పోసుకుని, క్రింది మంత్రములను ఒక్కొక్కసారి చదువుతూ, ప్రతి సారీ, పై పెదవికి నీరు తగలకుండా, లోనికి స్వీకరించాలి.

ఐం ఆత్మ తత్వాయ స్వాహా
క్లీం విద్యా తత్వాయ స్వాహా
సౌః శివ తత్వాయ స్వాహా

ఇప్పుడు ఈ క్రింది మంత్రాన్ని పఠిస్తూ నీటిని కుడి చేతిలో పోసుకుని, మధ్య వేలు, ఉంగరం వేలు మధ్య నుండి పళ్లెము లోనికి జార విడువ వలెను.(ఇలా చేసేటప్పుడు చేయి విదల్చడము వంటివి చేయకూడదు)

**ఐం క్లీం సౌః సర్వ తత్వేభ్యః స్వాహా**

## 4. ప్రాణాయామము

కుడి చేతి ఉంగరం వేలితో ఎడమ నాసికను మూసి, కుడి నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ, గాయత్రీ మంత్రాన్ని ఒకసారి ( ఓం భూర్భువస్వః తత్స వితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహీ, ధియోయోనః ప్రచోదయాత్) మననము చేసుకోవాలి.
కుడి బొటన వేలితో కుడి నాసికను మూసి, ఊపిరిని బంధించి, గాయత్రీ మంత్రాన్ని రెండు సార్లు మననము చేసుకోవాలి.

ఎడమ నాసికను తెరిచి, దాని ద్వారా ఊపిరిని బయటకు వదులుతూ,గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననం చేసుకోవాలి. చివరగా, గాలిని పూర్తిగా బయటకు పంపిన తరువాత, ఊపిరిని బంధించి(ఉచ్ఛ్వాస, నిశ్వాసములు లేకుండా) గాయత్రీ మంత్రాన్ని ఒకసారి మననము చేసుకోవాలి.

ఇదే విధముగా మరలా ఎడమ నాసిక ద్వారా ఊపిరి పీలుస్తూ పై ప్రక్రియను పునరుద్ధరించాలి. ఇది ఒక ప్రాణాయామము. ఇలా మూడు సార్లు చేసినచో, కొన్నాళ్లకు చైతన్యవంతమైన దివ్య శరీరము లభిస్తుందని శాస్త్రములు చెబుతున్నాయి.

## 5. సంకల్పము

కుడి చేతిలో పసుపు కలిపిన అక్షతలు తీసుకుని, గుప్పిట మూసి, ఎడమ అరచేయి మీద, కుడి గుప్పిటను ఉంచి, రెండింటినీ కలిపి కుడి తొడ మీద ఉంచుకొని, ఈ క్రింది సంకల్ప పాఠాన్ని చెప్పాలి.
మమ ఉపాత్త సమస్త దురిత క్షయ ద్వారా, (దేవత పేరు) + దేవతాముద్దిశ్య, (దేవత పేరు) + దేవతా అనుగ్రహ సిద్ధ్యర్థ్యం, యథా శక్తి, (దేవత పేరు) + దేవతా నిత్య పూజాం కరిష్యే.
పై మంత్రం చెప్పిన పిదప అక్షతలను నీటితో పాటు ఒక పళ్లెంలో విడిచి పెట్టాలి.
షోడశోపచారములు

### 1. ధ్యానము
కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,
“(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయైనమః ధ్యాయామి” అని చెబుతూ అమ్మవారి చిత్రము లేదా యంత్రము పైన అక్షతలు ఉంచవలెను.

### 2. ఆవాహనము
కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,
“(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయై నమః ఆవాహయామి” అని చెబుతూ, అమ్మవారి చిత్రము లేదా యంత్రము పైన అక్షతలు ఉంచవలెను.

### 3. ఆసనము
కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని,
“(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయై నమః నవరత్న ఖచిత సింహాసనం సమర్పయామి” అని చెబుతూ అమ్మవారి చిత్రము లేదా యంత్రము మీద అక్షతలు ఉంచవలెను.

### 4. పాద్యము
అమ్మవారి పాదములు కడుగుతున్నట్లు భావన చేస్తూ,
“(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయై నమః పాద్యం సమర్పయామి” అని చెబుతూ, అమ్మవారి చిత్రము లేదా యంత్రము పైన, పుష్పముతో నీరు చల్లవలెను.

### 5. అర్ఘ్యము
అమ్మవారి హస్తములు కడుగుతున్నట్లు భావన చేస్తూ,
“(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయై నమః అర్ఘ్యం సమర్పయామి” అని చెబుతూ, అమ్మవారి చిత్రము లేదా యంత్రము పైన పుష్పముతో నీరు చల్లవలెను.

### 6. ఆచమనము
అమ్మవారికి జలము తాగిస్తున్నట్లు భావన చేస్తూ,
“(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయై నమః ఆచమనం సమర్పయామి” అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారి చిత్రము లేదా యంత్రమునకు చూపించి, ఆ జలమును మీరు స్వీకరించవలెను.

### 7. స్నానము

అమ్మవారికి స్నానము చేయిస్తున్నట్లు భావన చేస్తూ,
"(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయై నమః స్నపయామి" అని చెబుతూ, అమ్మవారి చిత్రము లేదా యంత్రము పైన, పుష్పముతో, నీరు లేదా పంచామృతమును చల్లుతూ, అమ్మవారి మూలమంత్రమును 15 సార్లు జపించవలెను.
( పంచామృతము – ఆవు పాలు, ఆవు పెరుగు, ఆవు నెయ్యి, తేనె, మరియు చక్కెరల మిశ్రమము)

### 8. వస్త్రము

అమ్మవారికి వస్త్రము సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, కుడి చేతిలోకి పుష్పము లేదా అక్షతలు తీసుకుని
"(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయై నమః వస్త్రం సమర్పయామి / వస్త్రార్థం పుష్పం / అక్షతాన్ సమర్పయామి" అని చెబుతూ, ఆ పుష్పమును అమ్మవారి చిత్రము లేదా యంత్రము పైన ఉంచవలెను.

### 9. ఆభరణము

అమ్మవారికి ఆభరణములు సమర్పిస్తున్నట్లు భావన చేస్తూ, కుడిచేతిలోనికి పుష్పము లేదా అక్షతలు తీసుకుని,
"(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయై నమః ఆభరణార్థే పుష్పం / అక్షతాన్ సమర్పయామి" అని చెబుతూ ఆ పుష్పము లేదా అక్షతలను అమ్మవారి చిత్రము లేదా యంత్రము పైన ఉంచవలెను.

### 10. గంధము

అమ్మవారి మెడకు గంధము పూస్తున్నట్లు భావన చేస్తూ, పుష్పముతో గంధము తీసుకుని,
"(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయై నమః గంధం సమర్పయామి" అని చెబుతూ, అమ్మవారి చిత్రము లేదా యంత్రము పైన గంధము సమర్పించవలెను.

### 11. కుంకుమ

అమ్మవారికి కుంకుమ సమర్పించినట్లు భావన చేస్తూ,
"(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయై నమః కుంకుమం సమర్పయామి" అని చెబుతూ, అమ్మవారి చిత్రము లేదా యంత్రము పైన కుంకుమ సమర్పించవలెను.
ఇక్కడ పువ్వులు లేదా అక్షతలతో అమ్మవారికి పూజ చేయవలెను. పూజలో భాగంగా, ఓం శ్రీ దత్తాత్రేయ కవచం, ఓం శ్రీ దత్త హృదయం చదువవచ్చును.

### 12. ధూపము

అగరువత్తి వెలిగించి, జ్వాల ఆపివేసి,
"(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయై నమః ధూపమాఘ్రాపయామి" అని చెబుతూ, అమ్మవారికి ధూపం చూపించవలెను.

### 13. దీపము

దీపమును చేతిలోనికి తీసుకుని, హృదయ స్థానము కంటే పైకి ఉండేటట్లుగా పట్టుకుని,
"(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయై నమః దీపం సమర్పయామి" అని చెబుతూ, అమ్మవారికి దీపం చూపించవలెను.

### 14. నైవేద్యము

ఒక పళ్లెములో పళ్లు / పక్వాన్నములు (అప్పుడే వండిన పదార్థములు) నైవేద్యముగా ఉంచి, ఆ పళ్లెము చుట్టూ ప్రదక్షిణంగా (ఎడమ వైపు నుండి కుడివైపుకు) నీరు చల్లుతూ, క్రింద ఇవ్వబడిన మంత్రమును చెప్పవలెను.

ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్
ఓం ఆపోజ్యోతి రసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోం

తరువాత, అమృతమస్తు అని చెబుతూ, నైవేద్యంపైన ఒక చుక్క నీటిని చల్లవలెను.

తరువాత నైవేద్యం చుట్టూ నీటిని చల్లుతూ క్రింది మంత్రమును చెప్పవలెను
అమృతో పస్తరణమసి, సత్యంత వర్తేన పరిషించామి (పగటి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)
అమృతో పస్తరణమసి, ఋతంతాత్వర్తేన పరిషించామి (రాత్రి పూట నైవేద్యం పెట్టేటప్పుడు)
"(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయై నమః నైవేద్యం సమర్పయామి" అని చెప్పి, తరువాత క్రింది మంత్రములను చదువుతూ, ఆరు సార్లు అమ్మవారికి నైవేద్యమును సమర్పించవలెను.

ఓం ప్రాణాయ స్వాహా
ఓం అపానాయ స్వాహా
ఓం వ్యానాయ స్వాహా
ఓం ఉదానాయ స్వాహా
ఓం సమానాయ స్వాహా
ఓం బ్రహ్మణే స్వాహా

ఇలా నైవేద్యం సమర్పించిన తరువాత, అమ్మవారికి నీరు త్రాగటానికి ఇస్తున్నట్లు భావన చేస్తూ, ఒక ఉద్ధరిణతో నీటిని తీసుకుని,
"మధ్యే మధ్యే పానీయం సమర్పయామి" అని చెబుతూ, ఉద్ధరిణ లోని నీటిని అమ్మవారికి చూపించి, ఆ జలమును మీరు స్వీకరించవలెను.

- తరువాత, పళ్లెం చుట్టూ అప్రదక్షిణంగా (కుడి వైపు నుండి ఎడమ వైపుకు) నీటిని చల్లుతూ, "అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి" అని చెప్పవలెను.
- అమ్మవారి చేతులు కడుగుతున్నట్లు భావిస్తూ, "హస్తౌ ప్రక్షాళయామి" అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారికి చూపించి, పళ్లెములో విడువవలెను.
- అమ్మవారి కాళ్లు కడుగుతున్నట్లు భావిస్తూ, "పాదౌ ప్రక్షాళయామి" అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారికి చూపించి, పళ్లెములో విడువవలెను.
- అమ్మవారికి త్రాగటానికి నీరు ఇస్తున్నట్లుగా భావిస్తూ, "ఆచమనీయం సమర్పయామి" అని చెబుతూ, ఉద్ధరిణతో నీటిని అమ్మవారికి చూపించి, పళ్లెములో విడువవలెను.

### 15. మంత్ర పుష్పము

పుష్పములు లేదా అక్షతలు చేతిలోనికి తీసుకుని,

ఓం కాత్యాయనాయ విద్మహే కన్యకుమారి ధీమహి, తన్నో దుర్గిః ప్రచోదయాత్
ఓం కుల కుమారి విద్మహే మంత్రకోటి సుధీమహి, తన్నః కౌళీ ప్రచోదయాత్
ఓం త్రిపుర సుందరీ విద్మహే పీఠ కామినీ ధీమహి, తన్న క్లిన్నే ప్రచోదయాత్
"(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయై నమః మంత్రపుష్పం సమర్పయామి"

అని చెప్పి తరువాత ఆ పుష్పములు లేదా అక్షతలను స్వామివారి చిత్రము లేదా యంత్రముపైన ఉంచవలెను.

### 16. నీరాజనము

హారతి కర్పూరం వెలిగించి అమ్మవారికి చూపిస్తూ క్రింది మంత్రములను చెప్పవలెను.
"(మూలమంత్రం) + (దేవత పేరు) + దేవతాయై నమః నీరాజనం సమర్పయామి"

- ఇక్కడ హారతి పాట పాడవచ్చును.
- తరువాత పళ్లెములో ఒక చుక్క నీటిని విడువ వలెను.
- హారతి యొక్క ఉష్ణాన్ని (వేడిని) రెండు చేతులతోటి కళ్లకు అద్దుకుంటూ, "రక్షాం ధారయామి" అని చెప్పవలెను.
- చివరిగా, కుడి చేతిలోనికి అక్షతలు తీసుకుని, ఆ అక్షతల పైనుండి సన్నని ధార వలె నీటిని పోయాలి. నీరు మరియు అక్షతలు – మధ్య వేలు మరియు ఉంగరం వేళ్ల మధ్య మార్గం ద్వారా ఒక పళ్లెం లోకి ప్రవహించాలి. ఇలా చేస్తూ క్రింది మంత్రం చెప్పాలి.

"మంత్ర హీనం, క్రియా హీనం, భక్తి హీనం, శ్రద్ధా హీనం, ద్రవ్య హీనం పరమేశ్వరా, యత్ పూజితం మయా దేవ పరిపూర్ణం తదస్తుతే. మయా కృత (దేవత పేరు) + దేవతా నిత్య పూజా ఫలం సర్వం (దేవత పేరు) + దేవతా అర్పణమస్తు."

**ఓం పూర్ణమథః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే,**
**పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా అవశిష్యతే**
**ఓం శాంతిః శాంతిః శాంతిః**

# నవరాత్రులలో అమ్మవారి అవతారములు

తదుపరి కొన్ని పేజీలలో ప్రతి అవతారానికి మంత్రము, స్తోత్రములు మరియు వివరణ ఇచ్చాము.

ఆడియో ఫైల్స్ (లింక్)

1. బాల
2. గాయత్రి
3. అన్నపూర్ణ
4. శాకంబరీ
5. మహాలక్ష్మి
6. లలిత
7. సరస్వతి
8. దుర్గ
9. మహిషాసుర మర్దిని
10. శ్రీ రాజరాజేశ్వరి

# నవరాత్రులలో అమ్మవారి అవతారములు



## శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి

రంగు: పింక్ లేదా పసుపు
ప్రసాదం: పాలకోవా

శరన్నవరాత్రి ఉత్సవములలో మొదటి రోజు దుర్గమ్మ బాలత్రిపుర సుందరిగా దర్శనమిస్తుంది. త్రిపురిని భార్య త్రిపుర సుందరీ దేవి, అంటే ఈశ్వరుడి భార్య అయిన గౌరీదేవి అని అర్థము. మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము త్రిపుర సుందరీదేవి అధీనములో ఉంటాయి. అభయహస్త ముద్రతో, అక్షమాల ధరించిన అమ్మను ఆరాధిస్తే మనో వికారాలు తొలగిపోతాయి. నిత్య సంతోషము కలుగుతుంది. త్రిపుర సుందరీదేవి శ్రీ చక్రములోని త్రిపురాత్రయములో మొదటి దేవత. కనుక ఉపాసకులు త్రిపుర సుందరీదేవి అనుగ్రహము కోసము బాలార్చన చేస్తారు. సత్సంతానాన్ని అనుగ్రహించే దేవతగా త్రిపురసుందరీదేవి భక్తుల పూజలందుకుంటోంది. ఈ రోజు రెండు నుంచి పదేళ్ళలోపు బాలికలను అమ్మవారి స్వరూపముగా భావించి పూజ చేసి క్రొత్త బట్టలు పెట్టాలి.

**మంత్రము**
**ఐం క్లీం సౌః సౌః క్లీం ఐం**
అనే మంత్రాన్ని గురువు ద్వారా దీక్ష తీసుకుని 108 మార్లు జపించాలి.
లేని వారు **ఐం హ్రీం శ్రీం బాలా త్రిపుర సుందర్యై నమోనమః**

**స్తోత్రములు** (ఫైల్‌ను ఇక్కడ డౌన్‌లోడ్ చేయవచ్చు)
- **బాలా త్రిపుర సుందరీ అష్టోత్తర శత నామావళి**
- **బాలా త్రిపుర సుందరీ స్తోత్రము**
- **బాలా త్రిపుర సుందరీ కవచం**



## శ్రీ గాయత్రీ దేవి

రంగు: నారింజ
ప్రసాదం: పాయసం లేదా పరమాన్నం

శరన్నవరాత్రులలో రెండవ రోజు అమ్మ గాయత్రీ దేవిగా దర్శనమిస్తుంది. సకల వేద స్వర రూపం గాయత్రీ దేవి. అన్ని మంత్రాలకు మూలశక్తి గాయత్రీ దేవి. ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలు కలిగిన ఐదు ముఖాలతో శంఖము, చక్రము, గద, అంకుశము ధరించి దర్శనమిస్తుంది. ఆది శంకరులు గాయత్రీదేవిని అనంత శక్తి స్వరూపముగా అర్చించారు. ప్రాతః కాలములో గాయత్రిగానూ, మధ్యాహ్న కాలములో సావిత్రిగాను, సాయం సంధ్యలో సరస్వతిగానూ ఈమె ఉపాసకులతో ఆరాధనలు అందుకుంటుంది. ముఖములో అగ్ని, శిరస్సులో బ్రహ్మ, హృదయములో విష్ణువు, శిఖపై రుద్రుడు కొలువుంటారని పురాణములు చెబుతున్నాయి. గాయత్రీదేవిని ధ్యానిస్తే అనంత మంత్ర శక్తి కలుగుతుంది. గాయత్రీ ఉపాసన వలన బుద్ధి తేజోవంతము అవుతుంది. గాయత్రీ మంత్రజపము చతుర్వేద పారాయణ ఫలితాన్ని ఇస్తుంది.

**మంత్రము**
ఓం భూర్భువస్సువః తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధీయోయోనః ప్రచోదయాత్

**స్తోత్రములు** (ఫైల్‌ను ఇక్కడ డౌన్‌లోడ్ చేయవచ్చు)
- గాయత్రీ అష్టోత్తర శతనామావళి
- గాయత్రీ కవచం
- గాయత్రీ స్తుతి



## శ్రీ అన్నపూర్ణా దేవి

రంగు: చందనం లేదా ఆకుపచ్చ
ప్రసాదం: దద్ధోజనము

దసరా ఉత్సవాలలో మూడవ రోజు అమ్మవారిని శ్రీఅన్నపూర్ణాదేవిగా అలంకరిస్తారు. సకల ప్రాణకోటికి జీవనాధారము అన్నము. ఈ రూపములో అమ్మ రసపాత్రను ధరించి దర్శనమిస్తుంది. అన్నం అంతరార్థం జ్ఞానం. అందుకే అన్నము పరబ్రహ్మ స్వరూపం అంటారు. ఆదిభిక్షువైన ఈశ్వరుడికే జ్ఞాన భిక్ష పెట్టిన దేవత అన్నపూర్ణాదేవి. ఈమెను ధ్యానిస్తే మేధాశక్తి వృద్ధి చెందుతుంది. మధుర భాషణ, సమయ స్ఫూర్తి, వాక్శుద్ధి, భక్తిశ్రద్ధలు, ఐశ్వర్యము కలుగుతాయి. మానవుణ్ణి సకల సంపూర్ణిడిగా ఈ దేవి అనుగ్రహిస్తుంది. ప్రపంచ సృష్టి పోషకురాలు "అమ్మ" అనే అంతరార్థం ఈ అవతారములో కనిపిస్తుంది. అమ్మ ధరించిన రసపాత్ర అక్షయ శుభాలను అందిస్తుంది. బుద్ధి, జ్ఞానాలను ఈ తల్లి వరములుగా ఇస్తుంది. పరిపూర్ణ భక్తితో తనను కొలిచే భక్తుల పోషణాభారము అమ్మ వహిస్తుందని ఆర్షవాక్యము.

**మంత్రము**
హ్రీం శ్రీం క్లీం ఓం నమో భగవత్యన్నపూర్ణేశి మమాభిలషితం అన్నం దేహి స్వాహా
అనే మంత్రము 108 సార్లు జపించాలి. లేదా
హ్రీం అన్నపూర్ణేశ్వర్యై నమః పాహిమాం రక్షమాం
అని కూడా జపించవచ్చును.

**స్తోత్రములు** (ఫైల్‌ను ఇక్కడ డౌన్‌లోడ్ చేయవచ్చు)
**అన్నపూర్ణ అష్టోత్తర శతనామావళి**
**అన్నపూర్ణా కవచం**



## శాకంబరీ దేవి

రంగు: ముదురు నీలం
ప్రసాదం: చక్రపొంగలి (తీపి)

దసరా నవరాత్రులలో నాల్గవ రోజు అమ్మవారిని శాకంబరీ దేవి రూపంలో ఆరాధిస్తాము. శాకములు అంటే కూరగాయలు. అమ్మవారిని వివిధ కూరగాయలతో అలంకరించి పూజిస్తాము. కనుక ఈ తల్లిని శాకంబరీ దేవి అంటాము. ఈ విధంగా పంట తొలిదశలో వున్న సమయంలో కూడా అమ్మవారిని పూజించడం వలన పంటలు సమృద్ధిగా పండుతాయనీ, పాడిపంటలకు లోటు ఉండదనీ విశ్వాసం. ఆహారాన్ని లోటు లేకుండా ప్రసాదించే చల్లని తల్లి ఈ శాకంబరీదేవి.

పూర్వము తీవ్రమైన కరువు పరిస్థితులు సంభవించినప్పుడు అమ్మవారు అనేక శాకముల (అనగా కూరగాయలు) రూపంలో ఉద్భవించి, ప్రజల ఆకలి తీర్చి రక్షించింది కనుక, శాకంబరీ దేవిగా పూజలందుకుంటున్నట్టు పురాణకథనం.

**మంత్రము**
హ్రీం శ్రీం క్లీం భగవతీ శాకంబరీ స్వాహా

**స్తోత్రములు** (ఫైల్‌ను ఇక్కడ డౌన్‌లోడ్ చేయవచ్చు)
**శాకంబరీ అష్టోత్తర శతనామావళి**
**శాకంబరీ కవచం**



## శ్రీ మహాలక్ష్మీ దేవి


రంగు: ఆకుపచ్చ లేదా పసుపు పచ్చ
ప్రసాదం: పెసలు కలిపిన బియ్యం, బెల్లం, డ్రై ఫ్రూట్స్ కలిపి చేసిన తీపి పొంగలి

దసరా నవరాత్రులలో అయిదవ రోజు అమ్మను శ్రీ మహాలక్ష్మీ దేవిగా అలంకరిస్తారు.రెండు చేతులతో కమలములు ధరించి, అభయ వరద హస్త ముద్రలను ప్రదర్శిస్తూ, గజరాజు సేవిస్తుండగా శ్రీమన్మహాలక్ష్మీ రూపములో అమ్మ దర్శనమిస్తుంది. మహాలక్ష్మీదేవి సర్వమంగళకారిణి. ఐశ్వర్య ప్రదాయిని. అష్టలక్ష్ముల సమిష్టి రూపమే మహాలక్ష్మి.
డోలాసురుడనే రాక్షసుడను సంహరించిన దేవత.శక్తి త్రయములో అమ్మ మధ్యశక్తి. ఈ దేవిని ఉపాసిస్తే ఫలితాలు శీఘ్రముగా కలుగుతాయని పురాణములు చెబుతున్నాయి.

"యాదేవీ సర్వ భూతేషు లక్ష్మీరూపేణ సంస్థితా" అంటే అన్ని జీవులలోనూ ఉండే లక్ష్మీ స్వరూపము దుర్గాదేవి అని చండీస్తుతి చెబుతుంది. కనుక శరన్నవరాత్రులలో మహాలక్ష్మీదేవిని పూజిస్తే శుభాలు కలుగుతాయి.

**మంత్రము**
ఓం శ్రీం హ్రీం శ్రీం కమలే కమలాలయే ప్రసీద ప్రసీద శ్రీం హ్రీం శ్రీం ఓం మహాలక్ష్మ్యై నమః (గురువు గారి వద్ద దీక్ష తీసుకుని చేయవలెను)
లేదా
ఓం శ్రీం హ్రీం క్లీం మహాలక్ష్మ్యై స్వాహా
అని జపించవచ్చును.

**స్తోత్రములు** (ఫైల్‌ను ఇక్కడ డౌన్‌లోడ్ చేయవచ్చు)
**మహాలక్ష్మీ అష్టోత్తర శత నామావళి**
**మహాలక్ష్మీ అష్టకం**



## శ్రీ లలితా త్రిపుర సుందరి

రంగు: ఎరుపు లేదా పసుపు లేదా ఆకుపచ్చ
ప్రసాదం: అన్ని కూరగాయలతో వండిన అన్నం

దసరా నవరాత్రులలో ఆరవ రోజు అమ్మను శ్రీ లలితా త్రిపుర సుందరిగా అలంకరిస్తారు. దేవీ ఉపాసకులకు అమ్మ ముఖ్య దేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపము. పంచదశాక్షరీ మహామంత్ర అధిష్ఠాన దేవతగా లలితాత్రిపురసుందరీ దేవిని ఆరాధిస్తారు. సకల లోకాతీతమైన కోమలత్వము కలిగిన మాతృమూర్తి అమ్మ. చెరుకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించిన రూపములో, కుడివైపున లక్ష్మీదేవి, ఎడమవైపున సరస్వతీదేవి సేవలు చేస్తుండగా లలితాదేవి భక్తులను అనుగ్రహిస్తుంది. దారిద్ర్య దుఃఖాలను తొలగించి సకల ఐశ్వర్యాభీష్టాలను సిద్ధింపజేస్తుంది. అమ్మ శ్రీవిద్యా స్వరూపిణి. సృష్టి, స్థితి సమ్హార రూపిణి.

- శ్రీ చక్రమునకు లేదా అమ్మవారి చిత్రమునకు కుంకుమతో నిత్యపూజలు చేసే సువాసినులకు తల్లి మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది.

**మంత్రము**
పంచదశీ దీక్ష ఉన్నచో **పంచదశీ మంత్ర** జపము చేయవలెను. లేనిచో
**ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రే నమః** అని చేయవలెను.

**స్తోత్రములు** (ఫైల్‌ను ఇక్కడ డౌన్‌లోడ్ చేయవచ్చు)
**శ్రీ లలితా అష్టోత్తర శతనామావళి**
**శ్రీ లలితార్య కవచం**
**శ్రీ లలితా పంచరత్నం**



## శ్రీ సరస్వతీ దేవి

రంగు: తెలుపు
ప్రసాదం:  కట్ పొంగలి లేదా పులగం

దసరా నవరాత్రులలో ఏడవ రోజు అమ్మను శ్రీ సరస్వతీ దేవి గా అలంకరిస్తారు. శరన్నవరాత్రులలో మూలా నక్షత్రానికి ప్రత్యేక విశిష్టత ఉన్నది. చదువుల తల్లి సరస్వతీదేవి రూపములో దుర్గాదేవి దర్శనమిచ్చే పవిత్రమైన రోజు. బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతీ దేవిని పురాణములు వర్ణిస్తున్నాయి. శ్వేత పద్మాన్ని ఆసనముగా అధీష్ఠించి వీణ, దండ(జపం చేసేటప్పుడు చేతికి ఆధారంగా పెట్టుకునేది), కమండలము, అక్షమాల ధరించి అభయ ముద్రతో భక్తుల అజ్ఞాన తిమిరాలను ఈ దేవి పోగొడుతుంది. వ్యాసభగవానుడు, వాల్మీకిమహర్షి, కాళిదాసు మున్నగు లోకోత్తర కవులకు, పురాణ పురుషులకు అమ్మ వాగ్వైభవమును వరముగా అందచేసింది. అమ్మను కొలిస్తే విద్యార్ధులకు చక్కని బుద్ధిని వికాసము కలుగుతుంది. సంగీత సాహిత్యములకు అమ్మ అధిష్టాన దేవత. సకల జీవుల జిహ్వాగ్రముపై అమ్మ నివాసము ఉంటుంది.

**మంత్రము**
దీక్ష ఉన్నచో
**ఐం వద వద వాగ్వాదినీ స్వాహా**
లేదా
**ఐం మహా సరస్వత్యై నమః**

**స్తోత్రములు** (ఫైల్‌ను ఇక్కడ డౌన్‌లోడ్ చేయవచ్చు)
**శ్రీ సరస్వతీ అష్టోత్తర శతనామావళి**
**శ్రీ సరస్వతీ కవచం**
**శ్రీ సరస్వతీ సూక్తం**



## శ్రీ దుర్గా దేవి

రంగు: ఎరుపు లేదా ఊదా రంగు
ప్రసాదం: పప్పు వడలు, మినప వడలు

దసరా నవరాత్రులలో ఎనిమిదవ రోజు అమ్మను శ్రీ దుర్గా దేవిగా అలంకరిస్తారు. దుర్గతులను నివారించే మహాశక్తి స్వరూపముగా అమ్మవారు నవరాత్రులలో అష్టమి తిథిలో దుర్గాదేవిగా దర్శనమిస్తుంది. ఈ అవతారములో అమ్మ దుర్గముడనే రాక్షసుడిని సమ్హరించినట్లు పురాణములు చెబుతున్నాయి.

పంచప్రకృతి స్వరూపములలో ప్రధమమైనది దుర్గా రూపము. భవబంధాలలో చిక్కుకున్న మానవుడిని ఈ మాత అనుగ్రహించి మోక్షాన్ని ప్రసాదిస్తుంది. కోటి సూర్య ప్రభలతో వెలుగొందే అమ్మను అర్చిస్తే శత్రుబాధలు తొలగిపోతాయి. విజయము కలుగుతుంది. సకల గ్రహ దోషములు అమ్మను పూజించినంతమాత్రమునే ఉపశమింపబడతాయి. ఆరాధకులకు అమ్మ శీఘ్ర అనుగ్రహకారిణి.

**మంత్రము**
**ఓం దుం దుర్గాయైనమః**

**స్తోత్రములు** (ఫైల్‌ను ఇక్కడ డౌన్‌లోడ్ చేయవచ్చు)
**దుర్గా అష్టోత్తర శతనామావళి**
**దుర్గా సూక్తం**



## శ్రీ మహిషాసురమర్ధినీ

రంగు: మిరప ఎరుపు లేదా మెరూన్
ప్రసాదం: చింతపండు లేదా నిమ్మరసంతో చేసిన అన్నం

దసరా నవరాత్రులలో తొమ్మిదవ రోజు శ్రీ మహిషాసుర మర్ధినీ దేవిగా అలంకరిస్తారు. దేవీ నవరాత్రులలో అత్యుగ్ర రూపము మహిషాసుర మర్ధినీ దేవి. ఆశ్వయుజ శుద్ధ నవమి రోజున అమ్మ మహిషాసురమర్ధినిగా అవతరించి దుష్ట శిక్షణ శిష్ట రక్షణ చేసినది. ధర్మ విజయమునకు సంకేతముగా ఆశ్వయుజ శుద్ధ నవమి రోజును మహర్నవమిగా భక్తులు ఉత్సవము జరుపుకుంటారు. సింహ వాహనమును అధిష్ఠించి ఆయుధములను ధరించిన అమ్మ సకల దేవతల అంశలతో మహాశక్తి రూపములో ఈ రోజు దర్శనమిస్తుంది.మహిషాసురుడనే రాక్షసుడను సంహరించిన అమ్మను మహిషాసురమర్ధినీ దేవిగా పూజిస్తే శత్రుభయములు తొలగిపోయి సకల విజయములు కలుగుతాయి. ఈ అమ్మను పూజిస్తే సకల దేవతలను పూజించిన ఫలితము లభిస్తుంది.

**మంత్రము**
దీక్ష ఉన్నవారు
**ఐం హ్రీం క్లీం చాముండాయై విచ్చే**
లేదా
**ఓం మహిషాసుర మర్ధిన్యై నమః** అని జపం చేయవలెను.

**స్తోత్రములు** (ఫైల్‌ను ఇక్కడ డౌన్‌లోడ్ చేయవచ్చు)
**శ్రీ మహిషాసుర మర్ధినీ అష్టోత్తర శతనామావళి**
**శ్రీ మహిషాసుర మర్ధినీ స్తోత్రము**



## శ్రీ రాజరాజేశ్వరీ

రంగు:  ఎరుపు లేదా పసుపు లేదా ఆకుపచ్చ
ప్రసాదం: పులిహోర, బూరెలు

దసరా నవరాత్రులలో పదవ రోజు శ్రీ రాజరాజేశ్వరీ దేవి (విజయదశమి)గా అలంకరిస్తారు.

**మంత్రము**
**హ్రీం రాజరాజేశ్వర్యై నమః**

**స్తోత్రములు** (ఫైల్‌ను ఇక్కడ డౌన్‌లోడ్ చేయవచ్చు)
**శ్రీ రాజరాజేశ్వరీ అష్టోత్తర శతనామావళి**
**శ్రీ రాజరాజేశ్వరీ కవచం**
**శ్రీ రాజరాజేశ్వరీ అష్టకం**



# శ్రీ కుక్కే సుబ్రమణ్యాస్వామి దేవస్థానం




## కుక్కే సుబ్రమణ్యా దేవాలయంలో జరిగే
## ఆశ్లేష బలి మరియు సర్ప సంస్కార రెండు ముఖ్యమైన సర్ప్ దోష పూజలు

సుప్రసిద్ధ శ్రీ కుక్కే సుబ్రమణ్యాస్వామి దేవస్థానం కర్నాటక రాష్ట్రం, దక్షిణ కన్నడ జిల్లా, కడబ తాలూకా లోని సుబ్రమణ్యా అను గ్రామములో ఉంది. ఇక్కడ కార్తికేయుడిని సర్ప దేవునిగా భక్తులు ఆరాధిస్తారు. గరుడుడికి భయపడి దివ్య సర్పం అయిన వాసుకి, ఇతర సర్పాలు సుబ్రమణ్యుని చెంత శరణు పొందాయని పురాణాలు చెబుతున్నాయి.

అన్ని దోషాలలోకెల్లా ఎక్కువగా బాధను కలిగించే దోషం కాలసర్ప దోషం. దీనినే కాలసర్ప యోగం అని కూడా జ్యోతిష్య శాస్త్రజ్ఞులు అంటారు. దీని వలన, ముఖ్యంగా వివాహం కాకపోవడం, సంతానం కలగక పోవడం, చిత్త భ్రమణానికి సంబంధించిన వ్యాధులతో బాధ పడడం, ఇంటిలో నుండి పారిపోవడం, అపమృత్యువు వాతన పడడం..జరుగుతాయి. పెద్దలు చెప్పేదేమిటంటే, మనము కానీ, మన పూర్వీకులు కానీ ఏదైనా సర్పాన్ని చంపి, దానిని దహనం చేయకుండా వదిలివేసినప్పుడు, లేదా, జంట సర్పములలో ఒక సర్పాన్ని వేరు చేసినప్పుడు ఈ దోషాలు కలుగుతాయి. ఈ దోషాలు తరతరాలను పట్టి పీడిస్తాయి.

ఈ దోషాలకు ఒక్కటే పరిష్కారం ఉన్నది. అదే సర్ప సంస్కారం. ఈ పరిహార క్రియ సశాస్త్రీయంగా జరిగే స్థలాలు మన దేశంలో రెండు మాత్రమే ఉన్నాయి. ఒకటి కుక్కే సుబ్రహ్మణ్యా స్వామి దేవస్థానం. రెండవది నాసిక్ త్రయంబకేశ్వర దేవస్థానం.

కుక్కే సుబ్రహ్మణ్యా స్వామి దేవస్థానంలో ఈ సర్ప సంస్కారం దేవస్థానం వారి చేత లేదా దేవస్థానానికి ఆనుకుని ఉన్న మధ్వ పీఠం ఆధ్వర్యంలో కూడా జరుగుతుంది. మా అనుభవ పూర్వకంగా గమనించినదేమిటంటే, ఈ రెండిటిలోనూ, మధ్వుల చేత చేయబడే కార్యక్రమం శ్రద్ధా భక్తులతో నిండి, చేయించుకునే వారికి మిక్కిలి తృప్తిని కలిగిస్తుంది.

ఈ సర్ప సంస్కారంలో చేయబడే పూజలు

- ఆశ్లేష బలి
- ఆస్తీక హవనం
- నాగ ప్రతిష్ఠ
- సర్పదోష పరిహార దాన ప్రక్రియ



కాలసర్పదోషంతో బాధపడేవారు ఈ నాలుగూ చేయించుకోవడం ఉత్తమం. ఈ పరిహారాలు ప్రత్యేకమైన నక్షత్రాలలో ప్రత్యేకమైన తిథులలో చేయించుకుంటే, ఉత్తమ ఫలితాలు కలుగుతాయి. పైగా, కొన్ని తిథులలో ఇవి చేయబడవు. కావున, ఈ సంస్కారం చేయించుకోదలచినవారు మధ్వ పీఠం వారిని సంప్రదించి సూచనలు పొందడం ఉత్తమం.

ఈ పరిహార ప్రక్రియ రెండు రోజులు జరుగుతుంది. మొదటి రోజు ఉదయాన్నే 8.30 గంటల సమయంలో ప్రారంభించి, 12.00 గంటల వరకు సర్ప సంస్కారం ప్రక్రియ జరుగుతుంది. గోధుమ పిండితో జంట సర్పాలను చేసి, వాటిలో సర్ప శక్తులను ఆవాహన చేస్తారు. దానిలో ఒక సర్పాన్ని మంత్రయుక్తంగా మరణించినట్లు చేసి(అనగా శక్తి హీనం చేసి), దానికి శాస్త్రపరంగా దహన సంస్కారాలు నిర్వహించబడతాయి. రెండవ సర్పాన్ని దూరంగా చెట్ల మధ్యలో వదిలిపెట్టడం జరుగుతుంది. దీనితోబాటు, తెలియక చేసిన పొరబాట్లను క్షమించి, తమ వంశాన్ని దోష రహితంగా చేయమని ప్రార్థిస్తారు.

ఆ విధంగా చేసిన మొదటి రోజంతా, ఈ కార్యక్రమం తరువాత, మన ఇంట్లో ఎవరైనా మరణిస్తే మనం పాటించే అశౌచాన్ని పాటిస్తారు. అందువలన, ఆ రోజు ఏ దేవాలయాలకు వెళ్లకూడదు. పైగా, మధ్వ పీఠం వారు ఇచ్చిన ఆహారాన్ని మాత్రమే భుజించాలి. బయటి పదార్థాలు భుజించకూడదు.

రెండవ రోజు, ఉదయాన్నే 4.30 గంటల ప్రాంతంలో ప్రారంభమై, ఆస్థీక హవనం, దాన ప్రక్రియ, ఆశ్లేష బలి, నాగ ప్రతిష్ఠ చేయబడతాయి. ఇదంతా ముగిసేసరికి ఉదయం 11.00 గంటలు అవుతుంది. దాని తరువాత పుణ్యాహవచనం చేసిన తరువాత శుద్ధి అవుతారు. దీనితో పరిహార ప్రక్రియ పూర్తి అవుతుంది.

**దేవస్థానాన్ని పడగ విప్పి కాస్తున్న ఆరు సర్పాల కాల నాగు పాము (శేష పర్వతం) వలె ఉంటుంది.**

కుక్కే దేవస్థానం ఉన్న దక్షిణ కన్నడ జిల్లాలో ఎక్కడ చూసినా మనోహరమైన వాతావరణం కనిపిస్తుంది. గ్రామ నడిబొడ్డున దేవస్థానం ఉంటుంది. చుట్టూ అందమైన జలపాతాలు, అడవులు, కొండలు ఉండటమువలన ఇది ఒక ప్రకృతి అద్భుతము అని చెప్పవచ్చును.

సుబ్రమణ్య గ్రామానికి పూర్వంలో కుక్కే పట్టణం అని పేరు ఉండేది. తన దిగ్విజయధర్మయాత్రలో భాగంగా శ్రీ ఆది శంకరాచార్యులవారు కొన్ని రోజులు ఇక్కడ గడిపినట్టు "శంకర విజయం" చెప్తున్నది. శంకరాచార్యుల "సుబ్రమణ్య భుజంగ ప్రయాత స్తోత్రం"లో ఈ ప్రదేశాన్ని "భజే కుక్కే లింగం"గా ప్రస్తావించారు. స్కంధ పురాణ సనాతకుమార సంహిత లోని సాహ్యద్రఖండ తీర్థక్షేత్ర మహమనిపురణ అధ్యాయంలో శ్రీ సుబ్రమణ్య క్షేత్రం గురించి అద్భుతంగా అభివర్ణించారు. కుమార పర్వత శ్రేణి నుండి ఉద్భవించు ధారా నది ఒడ్డున శ్రీ క్షేత్రం కొలువై ఉంది.

శ్రీ క్షేత్రాన్ని దర్శించే యాత్రికులు కుమార ధార నదిలో స్నానం చేసి,దేవస్థానాన్ని దర్శించాలి. ఈ నది లోనే తారకాసురుని సంహరించిన తరువాత సుబ్రహ్మణ్య స్వామి తన శూలాన్ని కడిగినట్లుగా పురాణాలు చెబుతున్నాయి. అందువల్ల ఈ నదీ స్థానం చాలా ప్రశస్థమైనది.



దేవస్థానం వెనుక తలుపు గుండా భక్తులు గుడి ప్రాంగణాన్ని చేరుకుని మూలవిరాట్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. మూలవిరాట్టుకు, ముఖ్య ద్వారానికి మధ్య వెండి తాపడం చెయ్యబడిన గరుడస్తంభం ఉంది. వశీకరించబడిన ఈ గరుడ స్తంభం, లోపల నివాసం ఉన్న మహా సర్పం వాసుకి ఊపిరి నుండి వెలువడే విషకీలల నుండి భక్తులను కవచంలా కాపాడటానికి ప్రతిష్ఠించబడిందిఅని నమ్మకం. స్తంభం తరువాత బాహ్య మందిరం, అంతర మందిరం, సుబ్రమణ్య దేవుని గుడి ఉన్నాయి. గుడికి సరిగ్గా మధ్యలో పీఠం ఉంది. పీఠం పైన భాగంలో సుబ్రమణ్య స్వామి, వాసుకిల విగ్రహాలు, కింద భాగంలో శేషనాగు విగ్రహం ఉన్నాయి. ఈ విగ్రహాలకు నిత్య కర్మ ఆరాధన పూజలు జరుగుతాయి. పవిత్రత, ప్రాముఖ్యత వలన ఈ దేవస్థానం దినదిన ప్రవర్తమానం చెందుతూ చాలా వేగంగా అభివృద్ధి, ప్రజధరణ పొందుతున్నది.

ఒక పురాణానుసారం, షణ్ముఖ ప్రభువు తారక, శూరపద్మాసురుడు అను రాక్షసులను వారి అనుచరుల సమేతంగా సంహరించి తన సోదరుడు గణేశునితో కలిసి కుమార పర్వతాన్ని చేరుకుంటాడు. వారికి అక్కడ ఇంద్రుడు గొప్ప ఆహ్వానం పలుకుతాడు.

రాక్షస సంహారం వల్ల చాలా సంతోషంతో ఉన్న ఇంద్రుడు, కుమారస్వామిని తన కుమార్తె దేవసేనను మనువాడమని అడుగుతాడు. దానికి వెంటనే కుమారస్వామిని సానుకూలతను తెలియచేస్తాడు. వారి వివాహం కుమార పర్వతం పైన మృగశిర మాసం శుద్ధశష్టి నాడు జరుగుతుంది. ఆ వివాహంతో పాటు జరిగిన షణ్ముఖ పట్టాభిషేకానికి దేవదేవులు బ్రహ్మ, విష్ణు, రుద్రాది దేవతలు ఆశీర్వాదాలు అందచేస్తారు. ఈ కార్యక్రమానికి ప్రసిద్ధ పుణ్య నదుల నుంచి పవిత్ర జలాలను తెచ్చి మహాభిషేకా0న్ని నిర్వహించారు. అలా ఆ పుణ్య నదుల కలియక నుంచి ప్రవహించిన ధార నేడు కుమార ధారగా పిలవబడుచున్నది.

గరుడుని దాడి నుంచి తప్పించుకోవటానికి సర్ప రాజు వాసుకి కుక్కే సుబ్రమణ్య క్షేత్రము లోని బిల ద్వారా గుహలలో శివ తపస్సు చేస్తుంది. వాసుకి తపస్సుకు ప్రసన్నించిన శివుడు, షణ్ముఖుడిని ఎల్లప్పుడూ తన ప్రియ భక్తుడు వాసుకికి అండగా, తోడుగా ఉండమని చెపుతాడు. అందుకే, వాసుకికి కానీ నాగరాజుకు కానీ చెయ్యబడే పూజలు సుబ్రమణ్య స్వామి వారికి చేసినట్టే. మొదట్లో ఈ దేవస్థానం పూజా, శుద్ధి బాధ్యతలు స్థానిక తుళు బ్రాహ్మణులు చూసేవారు. 1845 తరువాత నుంచి వాటిని మధ్వ బ్రాహ్మణులు చూస్తున్నారు.

తులునాడు ప్రాంతం ఉన్న కర్నాటక, కేరళలో సర్ప దేవుడుకి ఉన్న బహుళ ప్రాముఖ్యం వల్ల ఈ ప్రాంతాల్లో అన్ని మతాలు, వర్గాల వారు ఈ పూజను జరిపిస్తారు.

**ఎలా చేరుకోవాలి**

తీర పట్టణం అయిన మంగళూరు నుండి 105కి.మీ. దూరంలో ఈ దేవస్థానం ఉంది. మంగళూరు నుండి రైలు, బస్సు, ట్యాక్సీల ద్వారా దేవస్థానాన్ని చేరుకోవచ్చు.

ఈ ఆలయంలో ముఖ్యంగా జరుపుకునే పండుగలు చంపషష్టి మహోత్సవం, సుబ్రహ్మణ్య విగ్రహాన్ని అలంకరించి వీధులలో ఊరేగిస్తారు. ఇదే కాకుండా మకర సంక్రాంతి, మేష సంక్రాంతి, నాగ పంచమి, మహా శివరాత్రి వంటి పండుగలను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుతారు.



# అబ్బాయిలకు పెళ్లి కావడానికి చేయవలసిన పూజా విధానములు

ఎవరికైనా, పెళ్లి కావడం లేదంటే, రెండు కారణాలు ఉంటాయి. ఒకటి సంబంధాలు రాకపోవడం, రెండు సంబంధాలు కుదరకపోవడం. మొదటి కారణమైతే దిగువనిచ్చినటువంటి పూజా విధానములు సత్ఫలితాలను ఇస్తాయి. కానీ, రెండవ కారణమైతే, ఈ పూజా విధానం ఆచరించడానికి ముందు పాటించవలసిన విషయాలు ఉన్నాయి.

ఏ వివాహమైనా సరే, జగన్మాత సంకల్పం చేత మాత్రమే జరుగుతుంది అని అందరూ నమ్మాలి. కానీ, అమ్మాయి వివాహ వయస్సులో ఉన్నప్పుడు జాతకాలు మొదలైన కొన్ని కారణాల వల్ల సంబంధాలు వద్దనుకోవడం జరుగుతున్నది. జాతకాలు చూడవద్దు అని చెప్పడం లేదు కానీ, అదే పనిగా జాతకాలనే నమ్ముకుని, మంచి సంబంధాలు వద్దనుకోవడం అంత మంచ పని కాదు. ఎందుకంటే, ఈ కలియుగంలో వివాహ బంధం కేవలము జాతక పొంతనల మీద మాత్రమే కాక, వధూవరుల మానసిక పరివర్తన, పరిస్థితులకు సర్దుకుపోయే గుణం..ఇటువంటి అనేక విషయాలమీద ఆధారపడి ఉండగా, కేవలం ఒక్క జాతకాన్నే పట్టుకుని, సంబంధాలు వదులుకోకూడదు. అలాగైతే, జాతకాలు అన్నీ క్షుణ్ణంగా పరిశీలించి చేసిన పెళ్లిళ్లు ఎన్నోవిఫలమవడం మనం చూస్తూ ఉన్నాము. అందువలన, వివాహం చేసుకోవలసిన ఆడపిల్ల గానీ, మగపిల్లవాడు గానీ, వివాహ బంధంలోని వారివారి బాధ్యతలను గుర్తు చేయవలసిన అవసరం తలిదండ్రులకు ఎంతైనా ఉన్నది.

మగ పిల్లలకు పెళ్లి కాకపోతే,

- గంధర్వ మంత్రం గురుముఖంగా పొంది, రోజుకు వెయ్యి సార్లు జపం చేయాలి.
-

**గంధర్వ మంత్రం**

**ఓం గంధర్వ రాజ విశ్వావసో మమ అభిలషితం కన్యాం ప్రయచ్ఛ స్వాహా**

ఈ మంత్రాన్ని ప్రతి రోజూ 1000 సార్లు, 6 నెలలపాటు చేయాలి. ఇలా చేస్తే సత్ఫలితాలను పొందవచ్చును. దీనితోపాటు, క్రింది పరిహారలు కూడా చేస్తే సత్వర ఫలితములు లభిస్తాయి.

- “పత్నీం మనోరమాం దేవీం, మనోవృత్తానుసారిణీ....” అనే శ్లోకం కలిగి ఉన్న అర్గళా స్తోత్రం పఠిస్తే మంచి ఫలితం పొందవచ్చును. (ఇది దుర్గా సప్త శతి అను 700 శ్లోకాలు గల పుస్తకంలో ఉన్నది).

- నారాయణీ మంత్రములు (దుర్గా సప్త శతిలో11వ అధ్యాయంలో 8 నుండి 23 వరకు ఉన్న శ్లోకములు )

- నారాయణి అనగా వైష్ణవి. ఈమె కూడా కల్యాణానికి అధిష్ఠాన దేవతగా ఉన్నది కనుక, ఆమె నామములు కూడా మంచి ఫలితాలను ఇస్తాయి. శ్రీచక్రంలోని 9 చక్రాలలో మాతృకా దేవతలలో ఉన్న వైష్ణవి దేవత యొక్క మంత్రం చేయవచ్చును.

**ఐం హ్రీం శ్రీం అం ఆం సౌః వైష్ణవీ మాత్రే మోహనాశిన్యై నమః పాహిమాం రక్షమాం**

పై మంత్రమును గురుముఖతః దీక్ష తీసుకుని, రోజుకు కనీసం 108 సార్లు జపించవలెను.

- అదృష్టవశాత్తూ మధ్యలోనే వివాహం కుదిరితే, వివాహం పూర్తి అయ్యే వరకూ ఈ పరిష్కారాన్ని కొనసాగించి, తరువాత ఆపివేయవచ్చును.

**పైన పేర్కొనిన ఫైల్‌లను srimeru వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు**

- అర్గళా స్తోత్రము
- నారాయణి మంత్రములు





సంపుటి 2 - సంచిక 2

# వివిధ ఉపాసనలు కలిపి అనుసరిస్తే ఏమవుతుంది?

ప్రశ్న: వివిధ ఉపాసనలు కలిపి అనుసరిస్తే ఏమవుతుంది?

సమాధానం:
శ్రీ మాత్రే నమః.

మనం ఎన్నో ఉపాసనలు ఎన్నో మార్గాలు ఎన్నుకుని భగవంతున్ని చేరుకోవడానికి ప్రయత్నిస్తూ ఉంటాము. మనలో చాలా మంది క్రియాయోగా అనీ విపాసనా అనీ చాలా మార్గాల్లో నేర్చుకుంటారు. "నదీనాం సాగరో గతి సర్వ దేవ నమస్కారం కేశవం ప్రతిగచ్ఛతి" అన్నట్లు అన్ని మార్గాలు ఆవిడ దగ్గరికే తీసుకెళ్తాయి. కానీ అన్ని మార్గాలు నేను ఆచరణలో పెట్టాలీ అంటే, ఒకటీ confuse అయిపోతాం, రెండూ ఈ జీవిత కాలం సరిపోదు. అందువల్ల ఒక్కొక్కళ్ళకి ఒక్కొక్క మార్గమే నిర్దిష్టంగా సూచించబడుతుంది. మనకి తెలియదు. అలాంటప్పుడు నేను వెళ్ళేటటువంటి మార్గము నాకు సరైందా? కాదా? అనుభవాలు నేను పొందుతున్నాను అన్నది ఎలా తెలిసుకోవాలి?

కొంతమంది అనుకుంటారు నాకు పూజచేస్తుంటే అమ్మవారు కనపడిందండీ, అమ్మవారి విగ్రహం, ఆకుపచ్చ చీర కట్టుకొని కనపడింది, చాలా నగలు పెట్టుకొని అని. నాక్కూడా చెప్తూ ఉంటారు. నేను వాళ్ళని కాదనలేను. కానీ నిజం ఏమిటంటే మనకి ఎప్పుడూ కనబడేటువంటి అమ్మవారు కనబడిందంటే, మా గురువుగారు చెప్పినట్టు, అది leakage of memory అంటారు. ప్రదేశం కానీ, సందర్భం కానీ, మనం చూసిందే అయినప్పుడు, ఎప్పుడో చూసుంటాము, మళ్ళీ అలా రావడానికి అవకాశం. ఈ అనుభవాలు కలిగినప్పుడు మనం కలిగినటువంటి అనుభవాల మీదే దృష్టి పెట్టుకుంటే మనకి నిజంగా లోపల కలిగే మార్పులు మనం గమనించే అవకాశం మనం పోగొట్టుకుంటాము. అసలు నిజంగా చెప్పాలంటే అసలు మీరు ఇంతవకూ ఊహించనటువంటి, చూడనటువంటి, సందర్శించనటువంటి ప్రదేశాలు మీకు కనబడతాయి.

ఏంతో మంది ఋషులు, వాళ్ళు మీకు వచ్చి మీతో మాట్లాడడం జెరుగుతూ ఉంటుంది. కొన్ని మంత్రాలు మీకు కనబడుతూ ఉంటాయి. శబ్దాలు వినబడుతూ ఉంటాయి. ఇవన్నీ ఒక level, అంటే ఒక భాగం. కానీ ఇవి వినేసి నేను చాలా ముందుకెళ్ళిపోయాను, నాకు గజ్జెల చప్పుడు వినబడిపోతూ ఉంది, అని మురిసిపోవడం మంచిదే.

కానీ అక్కడతోటి తృప్తిపది పది మందికి చెప్పెయ్యడం, Facebook లో పెట్టి like ల కోసం ఎదురుచూస్తూ కూర్చోవడం, ఇలా కాకుండా, ఏ ఉపాసన అయినా సరే, అసలు ఉపాసనా అక్కర్లేదండీ, ప్రతి రోజూ నేను జీవిస్తూ ఉన్నప్పుడు నా ప్రపంచం ఒక గ్రంథాలయం.

నేను చూసే వ్యక్తులు పుస్తకాలు. నాకు కలిగే అనుభవాలు గురువులు. వీళ్లందరి దగ్గరనుండి నేను నేర్చుకోవాలి. దానికి ఏ ఉపాసనా అఖ్ఖర్లేదు. నేర్చుకొని పరిపక్వము అవ్వాలి. ఈ పరిపక్వతని నేను అనుక్షణం పర్యవేక్షిస్తూ ఉండాలి, అంటే, affirmation, confirmation, reaffirmation. మూడు పాదాలుంటాయి.

"*Confirmation of the affirmation leads to the reaffirmation*" అని అంటారు. అంటే ధర్మ సూక్ష్మాలు ఏవైతే ఉన్నాయో, నేను ఏ విద్యలో అయితే నేను నేర్చుకున్నానో, దాని ప్రకారం నేను నడ్చుకుంటున్నానా? ఆ మార్పులు, ఓర్పు కానీ, సహనం కానీ, క్షమ కానీ, కోపం తగ్గడంగాని, ఆ unconditional ప్రేమ అన్నది కానీ, నాకు కలుగుతున్నాయా? ఒక situation కి నేను react అయ్యేటటువంటి ఆ సమయం, అందరూ react అవుతారు, momentary reaction అంటారు. కానీ దాన్నే మనస్సులో పెట్టుకొని కక్షలు ద్వేషాలు పెట్టుకొని వాళ్ళతో మాట్లాడకుండా ఉండడం, వాలని చూస్తేనే ద్వేషభావం రావడం, ఇలాగ రాక్షసత్వం నాలో ఉన్నప్పుడు నేను ఎంత ఉపాసన చేస్తే ప్రయోజనం ఏముందండీ?

అంచేత నాలో కలిగే మార్పులు, నేను చెప్పేదేమిటంటే ఒక పుస్తకం తీసుకొని, ఉపాసన ఏది మొదలెట్టినా , శ్రీవిద్యే అనుకోండి, ఇంకోటేదైనా అనుకోండి, నేనేమిటి ఇప్పుడు, ఇప్పుడు చూడండి ad లో ఇస్తూ ఉంటారు, ఆ మందు తాగడానికి ముందు బలహీనంగా ఉంటాడు. తాగాక అని ఇలా లావుగానూ. అలాగే ఒక ఉపాసన మొదలెట్టడానికి ముందు ఎలా ఉన్నాను, నాలో కోపం ఏ level లో ఉంది, 1 - 7 లో నేను ఏ scale లో ఉన్నాను, ఇవన్నీ చేసుకొని, నెల నెల నువ్వాడి చూసుకోవాలి. తగ్గిందా లేదా, తగ్గిందా లేదా, ఇది భక్తి పెరిగిందా లేదా, ఏకాగ్రత పెరిగిందా లేదా, భయం తగ్గిందా లేదా, ఇవన్నీ నేను బెరీజ్ వేసుకుంటే నేనా ఆ మార్కులు నాకు నేను వేసుకోగలిగితే, అప్పుడు నేను ఏ స్థితి లో ఉన్నానో నాకు తెలుస్తుంది. ఇంకెవరూ చెప్పఖ్ఖర్లేదు. కొన్నాళ్ళకి నాకు ఏదైతే నాకు ముఖ్యమనుకొన్నానో, విగ్రహారాధన అవనివ్వండి, హోమాలవనివ్వండి, పూజలవనివ్వండి, అవన్నీ కూడా compress అంటే సూక్ష్మ రూపంలో, కించిత్; మా గురువుగారి, పెద్దగురువుగారు చేసేవారు. నవావరణ పూజ, మేమెప్పుడూ ఓ మూడు గంటలు చేసేవాళ్ళము, పిల్లలం. చేస్తే ఒకసారి పిలిచారు నవావరణ పూజ చేస్తాను చూడండీ అని. మేమందరమూ కూర్చున్నాము, ఓ మూడు హెగంటలైనా చేస్తారు, ప్రవచనాలిస్తారని, ఇలా తీసుకున్నారు (చేతిలోకి తీసుకున్నట్టు చూపిస్తూ) చందనం, ఇలా అన్నారు (ఊపిరి వదిలినట్టు) అని ఇలా పెట్టి (చేతిలోని చందనం వేసేసినట్టు), ఆ రండర్రా బాబు, తీర్థం తీసుకోండి అన్నారు. ఇదేంటసలు ఈయన పూజేక్కడ చేసారనుకున్నాము. అంటే ఏమిటి, అంతర్లీనంగా అంట fast గా చేసేసాడాయన. ధూపమగ్రహయామి, దీపం దర్శయామీ, ఆచమనీయం సమర్పయామి, పాదయాహ్ పాద్యం, ఇవన్నీ లేవు అక్కడ. ఆ సారమంతా కూడా "తటిల్లతా సమరుచిః" అన్నట్టు ఒక్క క్షణం లో అనుభవించాము. ఆ స్థితికి చేరాలి అంటే, నేను, నన్ను నేను ఆత్మ విమర్శ సదా చేసుకుంటూ ప్రపంచాన్ని ఉన్నదున్నట్టుగా ఒప్పుకోవడం, నన్ను నేను ఎల్లప్పుడూ ఆత్మ విమర్శ చేసుకోవడం. ఇది నిజమైనటువంటి ఉపాసన. అప్పుడు నాలో కలిగేటటువంటి మార్పులే ఈ అనుభవాలు. మిగతా దర్శనాలన్నీ అనుభవించండి, మర్చిపోవండి, ఒదిలేసెయ్యండి, ఇంకో దర్శనం కోసం ready అయిపోవండి. నాటే కానీ అదే పట్టుకొని నాకు కుంకం పడిపోతుంది విగ్రహం నుండి, ఆ కుంకుమే పడుతుంది. రేపు పొద్దున్న అమృతం కురిసే అవకాశం పోగొట్టుకుంటున్నాము ఒక్కసారి ఆలోచించుకోండి.

శ్రీ మాత్రే నమః

# శ్రీవిద్యలో నా ప్రయాణం

వసంత లక్ష్మి గొల్లపూడి

**శ్రీ మాత్రే నమః**



నేను సెప్టెంబర్ 2021 లో శ్రీ విద్య తరగతులు, మాడ్యూల్ 1&2కు మొదటిసారి హాజరై శ్రీ విద్య ఉపాసనతో దీక్ష పొందాను. అంతకు ముందు నాకు శ్రీ విద్య ఉపాసన గురించి ఏమి తెలియదు. కానీ గురువు గురించిన ఒక తలంపు మాత్రం ఉండేది. అందరూ "మాకు గురువుగారు ఉన్నారు, ఆయన చెప్పినట్టే మేము అన్ని పాటిస్తున్నాము" అని అంటుంటే, "గురువు అనుగ్రహం నాకు మాత్రం ఎందుకు లేదు?" అని నాకనిపించేది. నేను ఎందుకో ఎవరికీ కనెక్ట్ అవ్వలేకపోతున్నానేమో అనిపించేది.

ఒకసారి టీవీలో ఆధ్యాత్మిక కార్యక్రమాల కోసం స్క్రోలింగ్ చేస్తుంటే, కరుణామాయగారి కొన్ని వీడియోస్ చూడటం జరిగింది. నాకు, మావారికి ఆయన చెప్పిన తీరు చాలా నచ్చింది. అలా కొన్ని రోజులకి సౌందర్యలహరి వెబ్సైటు చూసి ఏవో ఆధ్యాత్మిక విషయాలు లైవ్ లో నేర్చుకునే అవకాశం వస్తుంది కదా అన్నట్టు, మాడ్యూల్ 1&2 కి రిజిస్టర్ చేసుకున్నాను (ఇంగ్లీష్ వెర్షన్). కానీ వారు చెప్పే విషయాలు వింటుంటే, మొదట ఏమి బోధ పడలేదు. పూజ ప్రక్రియ అంటే ఇలా కూడా ఉంటుందా? అనే భావనకు లోనయ్యాను. అందువల్ల కొన్ని రోజుల పాటు గణపతి తర్పణాలు కూడా మొదలుపెట్టలేదు. కానీ గ్రూప్ లో కొందరు, రోజులు గడిచేకొద్ది, "మేము తర్పణాలు పూర్తి చేస్తున్నాము" అని వ్రాయడం, లేదా కొన్ని సందేహాలు వ్యక్తం చేయడం, వాటికీ గురువుగారు మార్గదర్శనం చేయడం లాంటివి చూసి, "ఇంతమంది చేస్తుంటే, నేను ఎందుకు చేయలేకపోతున్నాను?" అనిపించింది.

ఒక మంచి రోజున గణపతి తర్పణాలు మొదలుపెట్టాను. మొదట కొంత గందరగోళంగా అనిపించింది. పోను పోను ఉత్సహంగా చేశాను. తెల్లవారు ఝామున మూడుగంటలకు లేవడం అలవాటు చేసుకుని, ఆరు గంటలకల్లా తర్పణాలు పూర్తి చేసే విధంగా, ప్లాన్ చేసుకున్నాను. మధ్యలో ఎన్నో ఆటంకాలు వచ్చేవి. అవన్నీ దాటుకుంటూనే తర్పణలు 41 రోజులు విరామం లేకుండా చేశాను. ఏదో తెలియని ఆనందం అనుభవించాను. కానీ గణపతి, బాల మంత్ర జపం కొన్నాళ్లు వదిలిపెట్టకుండా చేశాను. తరువాత చేయలేకపోయాను. గ్రూప్ లో కూడా గురువు గారి సందేశాలను అనుసరిస్తున్నట్లే అనిపించేది కానీ, తరువాతి కాలంలో గురూజీని కలిసినప్పుడు, గురూజీ చెప్పినట్లు చేయటం లేదని అర్థమైంది.

జనవరి 2023లో, గురూజీని హైదరాబాద్ లో దర్శించుకున్నాము. నేను నా సాధన వివరాలు చెబుతూ, గణపతి తర్పణాలు బ్రేక్ లేకుండా చేసానని, జపం మాత్రం కుదరటం లేదని చెప్పాను. బేసిక్స్ లో చెప్పిన ఇంకొన్ని నియమాలని పాటిస్తున్నారా? అని అడిగారు. నేను లేదని చెప్పాను.

ఉదాహరణకు:

1. ఉదయం నిద్ర లేస్తూనే ఉత్తరం గోడ వంక నిశ్చలంగా చూస్తూ ధ్యానం చేయడం
2. తరువాత గణపతి మూల మంత్రంతో - 21 సార్లు ధ్యానించడం.

చేయడం లేదనేసరికి గురూజీ చాలా మందలించారు. గురువు చెప్పినది తూ.చ తప్పకుండ ఆచరించిన వారికే అమ్మ అనుగ్రహం ఉంటుందని చెప్పారు. గురు అనుగ్రహంతో, ఎంతో నిబద్ధతతో ఎన్నో కష్ట నష్టాలకోర్చి అన్ని మాడ్యూల్స్ పూర్తి చేసి పంచదశి మంత్ర దీక్షకి వెళ్ళబోతున్న కొంతమంది సాధకుల శ్రద్ధాభక్తుల వివరాలు చెప్పారు.

గురూజీ అంత మందలిస్తున్నప్పటికీ, నాకు కోపం కాని, ఉక్రోషం కానీ రాలేదు. అలాగే చేస్తాను గురూజీ అని చెప్పాను.కారణం తెలియదు కానీ, గురూజీని దర్శించి వారితో మాట్లాడిన తరువాత, అంతకు ముందు కష్టంగా ఉన్న పని తేలికగా అయిపోయింది. అప్పటి నుంచి నాలో మార్పు మొదలయినది.

మాడ్యూల్ 3&4 ఫిబ్రవరి 2023 లో, మాడ్యూల్ 5&6 ఏప్రిల్ 2023లో హాజరుఅయ్యి చిన్న విరామం కూడా లేకుండా నిర్దేశించిన నియమనిబంధనలతో పూర్తి చేయగలిగాను. మాడ్యూల్ 7కి అర్హత కోసం, ఆగష్టు 12 నుంచి 20 వరకు పీఠానికి వెళ్లి, కొంత సేవ చేసుకున్నాను. గురూజీ మార్గదర్శనంలో నా శ్రీ విద్యా సాధన ఇలా కొనసాగుతున్నది.

శ్రీమాత్రేనమః




# నిజం చెప్పాలి

అనగనగా ఒక కట్టెలుకొట్టే వాడు ఉండేవాడు. అతను చాలా కష్టపడే వాడు. తెల్లారకుండానే అడవిలోకి వెళ్లి, కట్టెలు కొట్టుకుని, ఊరిలో ఆ కట్టెలు అమ్ముకుని జీవితం కొనసాగిస్తూ ఉండేవాడు.

అలా ఉండగా ఒక రోజు కాలవ గట్టున చెట్టు నరుకుతుంటే తన గొడ్డలి నీళ్ళల్లో పడి పోయింది. నీళ్ళల్లో చాలా సేపు గొడ్డలిని వెతుక్కున్నాడు. కానీ లాభం లేక పోయింది. ఎక్కడా గొడ్డలి దొరకలేదు.

కాలవ గట్టున కూర్చుని, అయ్యో అని బాధ పడుతూ ఎడిచాడు. రెక్క ఆడనిదే డొక్క ఆడాడు, అన్నట్టు, పని చేస్తేనే పూట గడిచే పరిస్థితి. గొడ్డలి లేకపోతే కట్టెలు కొట్ట లేడు. కట్టెలు కొట్టక పొతే, అవి అమ్మ లేడు. అమ్మక పొతే, డబ్బు ఉండదు. డబ్బు లేకపోతే, కుటుంబమంతా పస్తులు ఉండాలి. ఇవన్నీ తలుచుకుని కళ్ళు మూసుకుని గట్టిగా వన దేవతని ప్రార్థించాడు.

"ఎలాగైనా గొడ్డలి దొరికేలా చూడు తల్లీ" అని మనసారా మొక్కు కున్నాడు.

దేవత ప్రత్యక్షం అయ్యింది. విషయం తెలుసుకున్నది.

దేవత నదిలోకి దిగి, ఒక బంగారు గొడ్డలి తీసింది.

"ఈ గొడ్డలి నీదా?" అని అతన్ని అడిగింది.

అతను, "కాదమ్మా, ఇది నాది కాదు" అని చెప్పాడు.

దేవత మళ్ళీ నీళ్ళల్లో దిగి, ఒక వెండి గొడ్డలి తీసింది.

"ఈ గొడ్డలి నీదా?" అని అడిగింది.

"కాదమ్మా, ఇది కూడా నాది కాదు" అని అతను బదులు చెప్పాడు.

ఈ సారి దేవత చాలా సేపు నీళ్ళల్లో వెతికింది.

వడ్డున కట్టెలుకొట్టే వాడు చాలా ఖంగారు పడుతున్నాడు.

తొందరగా దొరికితే బాగుండు అని మనసులో అనుకుంటూ ఉండగా, దేవత ఒక మామూలు ఇనుప గొడ్డలి చూపించింది.

"ఇది నీదా?" అని అడిగింది.

సంతోషంతో అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అమ్మయ్య అనుకుని, "అవునమ్మ! ఇదే నాది!" అని అందుకోవడానికి చేతులు జాపాడు.

వన దేవత అతని నిజాయితీని మెచ్చుకుని, అతని ఇనుప గొడ్డలు ఒకటే కాక, ఆ బంగారం గొడ్డలి, వెండి గొడ్డలీ కూడా అతని చేతుల్లో పెట్టింది. "నీ నిజాయతీ నాకు నచ్చింది, ఇవి కూడా ఈ రోజు నుంచి నీవే!" అని చెప్పింది.

కట్టెలు కొట్టే వాడు కళ్ళకి అద్దుకుని మూడు గొడ్డళ్లూ తీసుకున్నాడు.

ఆ రోజు బజారులో ఒక వ్యాపారస్తుడికి వెండి గొడ్డలి, బంగారం గొడ్డలి అమ్మాడు. వచ్చిన సొమ్ముతో కుటుంబ పరిస్థితులు మార్చోవాలనుకున్నాడు.

అవి కొనుక్కున్న షావుకారు, "ఇవి నీకు ఎక్కడివి?" అని ఆశ్చర్యంగా అడిగాడు.

కట్టెలు కొట్టేవాడు జరిగిందంతా చెప్పాడు.

ఆ షావుకారుకి అత్యాశ కలిగింది. వెంటనే అతను కూడా ఒక గొడ్డలి తీసుకుని వెళ్లి, కాలవలోకి విసిరేసి, వన దేవతని ప్రార్థించాడు.

వన దేవత ప్రత్యక్షం అయ్యింది.

షావుకారు, "నా గొడ్డలి ఏట్లో పడిపోయింది, కొంచం సహాయం చేయి తల్లీ" అని ప్రాధేయ పడ్డాడు.

వన దేవత నీళ్ళల్లో దిగి, ముందర లాగానే ఒక బంగారం గొడ్డలి తీసింది.

"ఇది నీదా?" అని అడిగింది.

ఆ షావుకారు కళ్ళు తిరిగాయి. అంత బహుమూల్యమైన గొడ్డలి కళ్ళెదురుగా కనిపిస్తుంటే, ఉండ పట్టలేక, "అవునమ్మ! ఇది నాదే!" అని అబద్ధం చెప్పాడు.

వన దేవతకి కోపం వచ్చింది. "అబద్ధం!" అని మాయం అయిపోయింది.

షావుకారుకి కొత్త బంగారం గొడ్డలి దొరకలేదు సరికదా, తెచ్చుకున్న పాతది కూడా కాలవలో ఎక్కడా కనిపించ లేదు. అందుకే పెద్దలు ఎప్పుడూ నిజం చెప్పమంటారు. నిజం చెప్పే వాళ్ళకీ ఎప్పటికో అప్పటికి మంచి జరుగుతుంది. కానీ అబద్ధం ఆడే వాళ్లకి మట్టుకు ఏదో ఒక రోజు మొదటికే మోసం వస్తుంది.

## శ్లోకము

**మతయో యత్ర గచ్ఛంతి, తత్ర గచ్ఛంతి వానరాః**
**శాస్త్రాణి యత్ర గచ్ఛంతి, తత్ర గచ్ఛంతి తే నరాః**

మనసు పరిపరి విధముల పరిగెడుతూ ఉంటుంది. మనసు చెప్పిన ప్రకారం నడుచుకునే వారు కోతులు అని పిలువబడతారు. శాస్త్రములు చెప్పిన ప్రకారం నడుచుకునే వారు మాత్రమే నరులు అని పిలువబడతారు. కనుక, మనము కూడా మనసు చెప్పినట్లు పరిపరివిధములైన మార్గములను అనుసరించకుండా, పెద్దలు చెప్పే మార్గము మాత్రమే అనుసరించి, మన జీవితాలను చక్కదిద్దుకోవచ్చును.





పీఠంలో గురూజీ జన్మదిన వేడుకలు (తిథి ప్రకారం )











ఫోటోలు : అమెరికా పర్యటనలో గురూజీ




గురూజీ ఆధ్వర్యంలో అమెరికాలో గణపతి నవరాత్రి ఉత్సవాలు







ఫోటోలు : శ్రీవిద్యా జ్ఞాన పీఠంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు

# అక్టోబరు నెలలో శ్రీవిద్యా జ్ఞాన పీఠం కార్యక్రమాలు



అక్టోబరు 15 - 24 శరన్నవరాత్రులు

- 1 ఉండ్రాళ్ల తద్దె
- 2 సంకట హర చతుర్థి
- 10 నిర్జల ఏకాదశి
- 14 మహాలయ అమావాస్య
- 15 శరన్నవరాత్రులు ప్రారంభం
- 20 సరస్వతీ పూజ
- 22 దుర్గాష్టమి
- 23 మహా నవమి
- 24 విజయ దశమి
- 25 సర్వేషామేకాదశి
- 31 అట్ల తద్దె

# గురువాణి

కాల నిర్ణయ పట్టిక





శ్రీ శోభకృత్ నామ సంవత్సరం

# 2023

కలియుగాది 5124, శాలిశకం 1945

వర్ష ఋతువు భాద్రపద మాసము

## SEPTEMBER-OCTOBER

**పండుగలు**

సెప్టెంబరు
17 కల్కి జయంతి
18 పదహారు కుడుముల తద్దె
**వినాయక చవితి**
గణపతి నవరాత్రారంభం
19 ఋషి పంచమి
21 స్కంద షష్టి
22 దూర్వాష్టమి
23 నందాదేవి పూజా
కేదారవ్రతం
25 విష్ణు ఏకాదశి
26 వామన జయంతి
28 అనంత పద్మనాభవ్రతం
హస్తకార్తె ఉ.9.46
30 మహాలయ పక్షారంభః

అక్టోబర్
1 ఉండ్రాళ్ళతద్దె
2 సంకటహర చతుర్థి
10 నిర్జల ఏకాదశి
11 చిత్తకార్తె రా.10.5
12 మాస శివరాత్రి
14 మహాలయ అమావాస్య

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>భాను (ఆది)<br>రాహు సా.4.30 ల 6.00<br>సా.దు. 4.25 ల 5.13 | | **17** ౨౫<br>విదియ ప.9.16<br>హస్త ప.9.31<br>అమృ రా.4.16 ల 5.58<br>రా.వ.6.2 ల 7.44 | **24** అశ్వి౧<br>నవమి ఉ.5.56 దశమి రా.3.56<br>పూర్వాషాఢ ప.10.38<br>అమృ ఉ.6.02 ల 7.34<br>పునరమృ రా.3.14 ల 4.44<br>రా.వ.6.10 ల 7.41 | భాద్రపద బహుళ **1** ౮<br>విదియ ప.12.13<br>అశ్విని రా.11.3<br>అమృ సా.4.8 ల 5.40<br>రా.వ.7.13 ల 8.45 | **8** ౧౫<br>నవమి ప.11.25<br>పుష్యమి తె.4.29<br>అమృ రా.9.31 ల 11.16<br>ప.వ.11.5 ల 12.49 |
| **MON**<br>ఇందు (సోమ)<br>రాహు ఉ.7.30 ల 9.00<br>ప.దు. 12.24 ల 1.12<br>ప.దు. 2.46 ల 3.34 | | **18** ౨౬<br>తదియ ప.10.15<br>చిత్ర ప.11.5<br>అమృ రా.2.57 ల 4.37<br>సా.వ. 4.55 ల 6.36 | **25** ౨<br>ఏకాదశీ రా.1.42<br>ఉత్తరాషాఢ ప.9.17<br>అమృ రా.10.1 ల 11.30<br>ప.వ. 1.1 ల 2.31 | **2** ౯<br>తదియ ప.10.43<br>భరణి రా.10.28<br>అమృ సా.5.47 ల 7.20<br>ఉ.వ. 8.25 ల 9.58 | **9** ౧౬<br>దశమి ప.1.8<br>ఆశ్రేష పూర్తి<br>అమృ తె.5.16లగా<br>రా.వ. 6.38ల 8.24 |
| **TUE**<br>భౌమ(మంగళ)<br>రాహు ప.3.00 ల 4.30<br>ఉ.దు. 8.24 ల 9.12<br>రా.దు. 10.46 ల 11.36 | | **19** ౨౭<br>చవితి ప.10.42<br>స్వాతి ప.12.9<br>అమృ రా.3.42 ల 5.21<br>సా.వ. 5.53 ల 7.31 | **26** ౩<br>ద్వాదశీ రా.11.16<br>శ్రవణం ఉ.7.45<br>అమృ రా.8.24 ల 9.53<br>ప.వ.11.28 ల 12.57 | **3** ౧౦<br>చవితి ప.9.38<br>కృత్తిక రా.10.17<br>అమృ రా.7.53ల 9.28<br>ప.వ.10.22 ల 11.57 | **10** ౧౭<br>ఏకాదశీ ప.3.8<br>ఆశ్రేష ఉ.7.3<br>అమృ ఉ.7.3 వరకు<br>రా.వ. 8.22 ల 10.8 |
| **WED**<br>సౌమ్య(బుధ)<br>రాహు ప.12.00 ల 1.30<br>ప.దు. 11.36 ల 12.24 | | **20** ౨౮<br>పంచమి ప.10.39<br>విశాఖ ప.12.44<br>అమృ రా.2.23 ల 3.59<br>సా.వ.4.44 ల 6.21 | **27** ౪<br>త్రయోదశీ రా.8.49<br>ధనిష్ఠ ఉ.6.5శతభిషంరా.4.24<br>అమృ రా.9.41 ల 11.11<br>ప.వ. 12.46 ల 2.15 | **4** ౧౧<br>పంచమి ప.8.59<br>రోహిణి రా.10.32<br>అమృ రా.7.18ల 8.55<br>ప.వ.2.27 ల 4.4<br>రా.వ.4,19ల 5.58 | **11** ౨౮<br>ద్వాదశీ సా.5.15<br>మఘ ప.9.39<br>అమృ ఉ.7.1 ల 8.48<br>పునరమృ తె.5.8ల<br>రా.వ. 6.30 ల 8.16 |
| **THU**<br>బృహస్పతి(గురు)<br>రాహు ప.1.30 ల 3.00<br>ప.దు. 10.00 ల 10.48<br>పు.దు. 2.48 ల 3.36 | | **21** ౨౯<br>షష్ఠి ప.10.7<br>అనూరాధ రా.12.50<br>అమృ రా.3.48 ల 5.22<br>రా.వ. 6.20 ల 7.55 | **28** ౫<br>చతుర్దశీ సా.6.24<br>పూర్వాభాద్ర రా.2.45<br>అమృ రా.7.18 ల 8.47<br>ప.వ.10.21 ల 11.51 | **5** ౧౨<br>షష్ఠి ఉ.8.50<br>మృగశిర రా.11.21<br>అమృ ప.2.14 ల 3.54<br>ఉ.వ. 5.58 వరకు | **12** ౨౯<br>త్రయోదశీ రా.7.17<br>పుబ్బ ప.12.13<br>అమృ ఉ.6.54 వరకు<br>రా.వ. 8.8ల 9.53 |
| **FRI**<br>భృగు (శుక్ర)<br>రాహు ప.10.30 ల 12.00<br>ఉ.దు.8.24 ల 9.12<br>పు.దు. 12.24 ల 1.12 | | **22** ౩౦<br>సప్తమి ప.9.8<br>జ్యేష్ఠ ప.12.29<br>అమృ తె.5.31 ల<br>రా.వ. 8.13 ల 9.46 | ○ **29** ౬<br>m పూర్ణిమ సా.4.8<br>ఉత్తరాభాద్ర రా.1.16<br>అమృ రా.8.45 ల 10.15<br>ప.వ. 11.45 ల 1.15 | **6** ౧౩<br>సప్తమి ప.9.12<br>ఆర్ద్ర రా.12.36<br>అమృ ప.2.4 ల 3.45<br>ఉ.వ.8.11 ల 9.52 | **13** ౨౦<br>చతుర్దశీ రా.9.7<br>ఉత్తర ప.2.38<br>అమృ ఉ.6.41 ల 8.27<br>రా.వ.11.46ల 1.30 |
| **SAT**<br>స్థిర (శని)<br>రాహు ఉ.9.00 ల 10.30<br>ఉ.దు. 6.00 ల 7.36 | **16** ౨౪<br>భాద్రపదశుక్లపాడ్యమి ఉ7.52<br>ఉత్తర ఉ.7.31<br>అమృ రా.3.00 ల 4.44<br>సా.వ. 4.36 ల 6.20 | **23** ౩౧<br>అష్టమి ఉ.7.42 మూలప.11.43<br>అమృ ఉ.7.4 వరకు<br>ప.వ.10.10ల 11.43<br>రా.వ. 8.52 ల 10.24 | **30** ౭<br>బ.పాడ్యమి ప.2.2<br>రేవతి రా.12.2<br>అమృ రా.9.44 ల 11.15<br>ప.వ.12.38 ల 2.9 | **7** ౧౪<br>అష్టమి ప.10.5<br>పునర్వసు రా.2.23<br>అమృ రా.11.48 ల 1.31<br>పవ. 1.29 ల 3.12 | ● 1 **14** ౨౧<br>అమావాస్య రా.10.36<br>హస్త సా.4.45<br>అమృ ప.10.12 ల 11.57<br>రా.వ.1.18 ల3.1 |

# గురువాణి

కాల నిర్ణయ పట్టిక




శ్రీ శోభకృత్ నామ సంవత్సరం

# 2023

కలియుగాది 5124, శాలిశకం 1945

శరదృతువు **ఆశ్వయుజ మాసము**

## OCTOBER-NOVEMBER

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>భాను (ఆది)<br>రాహు సా.4.30 ల 6.00<br>సా.దు. 4.25 ల 5.13 | ఆశ్వయుజ శుక్ల **15** ౨౨<br>పాడ్యమి రా.11.37<br>చిత్ర సా.6.26<br>అమృ ప.11.34ల 1.17<br>రా.వ.12.19ల 1.59 | **22** ౨౯<br>అష్టమి సా.5.23<br>ఉత్తరాషాఢ సా.5.15<br>అమృ ప.11.11 ల 12.42<br>రా.వ.8.59ల 10.29 | **29** ౬<br>ఐ.పాడ్యమి రా.12.25<br>అశ్విని ఉ.6.58<br>అమృ రా.1.37 ల 3.10<br>సా.వ.4.17 ల 5.50 | **5** ౧౩<br>అష్టమి రా.3.13<br>పుష్యమి ప.11.46<br>అమృ ఉ.6.33 వ<br>రా.వ.1.50ల 3.35 | **12** ౨౦<br>చతుర్దశి ప.1.53<br>స్వాతి రా.3.16<br>అమృ సా.5.55 ల 7.36<br>ఉ.వ. 7.46 ల 9.27 |
| **MON**<br>ఇందు (సోమ)<br>రాహు ఉ.7.30 ల 9.00<br>ప.దు. 12.24 ల 1.12<br>ప.దు. 2.46 ల 3.34 | **16** ౨౩<br>విదియ రా.12.09<br>స్వాతి రా.7.39<br>అమృ ప.10.24 ల 12.5<br>రా.వ.1.24 ల 3.3 | **23** ౩౦<br>నవమి ప.3.8<br>శ్రవణం ప.3.44<br>అమృ ఉ.5.59 ల 7.29<br>పునరమృ తె.4.24 ల 5.54<br>రా.వ.7.27 ల 8.57 | **30** ౭<br>విదియ రా.11.21<br>భరణి ఉ.6.17<br>అమృ రా.3.29ల 5.3<br>రా.వ.6.3 ల 7.38 | **6** ౧౪<br>నవమి తె.5.16<br>ఆశ్రేష ప.2.10<br>అమృప.12.23 ల 2.10<br>రా.వ.3.27 ల 5.13 | • **13** ౨౧<br>అమావాస్య ప.2.22<br>విశాఖ తె.4.1<br>అమృ రా.6.56 ల8.35<br>ఉ.వ. 9.2 ల 10.41 |
| **TUE**<br>భౌమ(మంగళ)<br>రాహు ప.3.00 ల 4.30<br>ఉ.దు. 8.24 ల 9.12<br>రా.దు. 10.46 ల 11.36 | **17** ౨౪<br>తదియ రా.12.5<br>విశాఖ రా.8.19<br>అమృ ప.11.16 ల 12.55<br>రా.వ. 12.21ల 1.58 | **24** కార్తి ౧<br>దశమి ప.12.49<br>ధనిష్ఠ ప.2.8<br>అమృ తె.5.45 ల<br>రా.వ.8.49 ల 10.18 | **31** ౮<br>తదియ రా.10.47<br>రోహిణి పూర్తి<br>అమృరా.2.55 ల 4.32<br>రా.వ.10.3 ల 11.40 | **7** ౧౫<br>దశమి పూర్తి<br>మఘ సా.4.45<br>అమృ ప.2.4 ల 3.51<br>రా.వ.1.37 ల 3.23 | |
| **WED**<br>సౌమ్య(బుధ)<br>రాహు ప.12.00 ల 1.30<br>ప.దు. 11.36 ల 12.24 | **18** ౨౫<br>చవితి రా.11.37<br>అనూరాధ రా.8.34<br>అమృ ప.10.3 ల 11.40<br>రా.వ.2.5 ల 3.40 | **25** ౨<br>ఏకాదశి ప.10.25<br>శతభిషం ప.12.28<br>అమృ ఉ.7.14 వరకు<br>పునరమృ 3.22 ల 4.51<br>రా.వ.6.25 ల 7.55 | ఆశ్వయుజ బహుళ **1** ౯<br>చవితి రా.10.40<br>రోహిణి ఉ.6.12<br>అమృ రా.9.48 ల 11.27<br>ప.వ.11.57ల 1.35 | **8** ౧౬<br>దశమి ఉ.7.27<br>పుబ్బ రా.7.23<br>అమృ ప.12.16ల 2.2<br>రా.వ.3.19ల 5.5 | |
| **THU**<br>బృహస్పతి(గురు)<br>రాహు ప.1.30 ల 3.00<br>ప.దు. 10.00 ల 10.48<br>ప.దు. 2.48 ల 3.36 | **19** ౨౬<br>పంచమి రా.10.35<br>జ్యేష్ఠ రా.8.16<br>అమృ ప.11.33 ల 1.8<br>రా.వ. 4.2 ల 5.36 | **26** ౩<br>ద్వాదశి ఉ.8.2<br>త్రయోదశి తె.5.42<br>పూర్వాభాద్ర ప.10.49<br>అమృ తె.4.48 ల<br>రా.వ.7.48 ల 9.18 | **2** ౧౦<br>పంచమి రా.11.9<br>మృగశిర ఉ.6.52<br>అమృ రా.9.33 ల 11.14<br>ప.వ.3.40 ల 5.21 | **9** ౧౭<br>ఏకాదశి ప.9.32<br>ఉత్తర రా.9.52<br>అమృ ప.1.54 ల 3.40<br>వర్జ్యము లేదు | |
| **FRI**<br>భృగు (శుక్ర)<br>రాహు ప.10.30 ల 12.00<br>ఉ.దు.8.24 ల 9.12<br>పు.దు. 12.24 ల 1.12 | **20** ౨౭<br>షష్ఠి రా.9.12<br>మూల రా.7.36<br>అమృ ప.1.22 ల 2.56<br>రా.వ. 6.3 ల 7.36<br>తె.వ. 4.46 ల | **27** ౪<br>చతుర్దశి రా.3.38<br>ఉత్తరాభాద్ర ప.9.18<br>అమృ ఉ.6.17 వరకు<br>పునరమృ తె.5.43 ల<br>రా.వ.8.38 ల 10.9 | **3** ౧౧<br>షష్ఠి రా.12.3<br>ఆర్ద్ర ఉ.8.4<br>అమృతం లేదు<br>రా.వ.8.53ల 10.35 | **10** ౧౮<br>ద్వాదశి ప.11.21<br>హస్త రా.12.4<br>అమృ సా.5.31ల 7.16<br>ఉ.వ.7.2 ల 8.47 | |
| **SAT**<br>స్థిర (శని)<br>రాహు ఉ.9.00 ల 10.30<br>ఉ.దు. 6.00 ల 7.36 | **21** ౨౮<br>సప్తమి రా.7.25<br>పూర్వాషాఢ రా.6.33<br>అమృ ప.1.57 ల 3.29<br>ఉ.వ.6.18 వరకు<br>రా.వ.2.6ల 3.37 | ○ **28** ౫<br>m పూర్ణిమ రా.1.50<br>రేవతి ఉ.7.59<br>అమృ ఉ.7.13 వరకు<br>పునరమృ రా.12.3 ల 1.34<br>రా.వ.3.6 ల 4.38 | **4** ౧౨<br>సప్తమి రా.1.25<br>పునర్వసు ప.9.43<br>అమృఉ.7.8 ల 8.51<br>పునరమృ తె.4.49 ల<br>రా.వ.6.24 ల 8.8 | **11** ౧౯<br>త్రయోదశి ప.12.50<br>చిత్ర రా.1.51<br>అమృ రా.6.57 ల 8.40<br>ఉ.వ. 8.39 ల 10.22 |  |

### పండుగలు

**అక్టోబరు**

15 శ్రీ శారదా శరన్నవరాత్రులు
18 తులా సంక్రమణం ప.3.9
20 సరస్వతీ పూజ
22 దుర్గాష్టమి
23 మహానవమి
**24** విజయదశమి
25 సర్వ ఏకాదశీ, స్వాతికార్తె ఉ.7.45
28 చంద్రగ్రహణంరా.గం.1.6 నుండి 2.24 వరకు
31 అట్లతద్దె

**నవంబరు**

1 సంకటహర చతుర్థి
7 విశాఖకార్తె ప.2.45
9 విష్ణు ఏకాదశి
10 ధన్వంతరీ జయంతి
11 మాస శివరాత్రి శని త్రయోదశి యమదీప దానము నరక చతుర్దశి
12 దీపావళి,సర్వ అమావాస్య
13 ఆకాశ దీపారంభం కేదారవ్రతం

# గురువాక్యం

మంత్రము, ప్రాపంచికమైన వత్తిడుల నుండి,
కష్ట సుఖాలనుండి, మధుర భావాల వైపుకు మళ్లిస్తుంది.

~ శ్రీ గురు కరుణామయ



guruvaani

**Srividya Learning Centre**
#69, 6th Cross Street,
Girinagar Phase I, Bengaluru,
KA 560085, India.

srimeru999@gmail.com
+91 8088256632
www.srimeru.org

Guruvaani is a Digital monthly newsletter published in English & Telugu by Srividya Learning Centre.